## స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్



9లో.. కలెక్టర్ పమేలా సత్పతి


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం



2 లో..

- జగిత్యాల జిల్లాలో ఎన్నికల సిబ్బంది 260
- పోలీస్ సిబ్బంది బందోబస్తు 233 మంది
- జగిత్యాల జిల్లాలో పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు 51, టీచర్స్ పోలింగ్ స్టేషన్లు 20
- పట్టబద్రుల మొత్తం పోలింగ్ స్టేషన్లు 499, టీచర్స్ పోలింగ్ స్టేషన్లు 274
- మొత్తం పట్టభద్రుల ఓటర్లు 3, 55159, టీచర్స్ ఓటర్లు మొత్తం 28088
- జగిత్యాల జిల్లాలో పట్టభద్రుల ఓటర్లు 35281
- పురుషులు 21667, మహిళలు 13,614
- టీచర్స్ ఓటర్లు 1769, పురుషులు 1232, మహిళలు 537
- పోలింగ్ ఫిబ్రవరి 27న పోలింగ్ సమయం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు
- ఓట్ల లెక్కింపు మార్చి 3 నుండి 8 వరకు

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త: ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం నుండి ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే అధికారులు పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు ఓటర్ లిస్టు తయారీ, ఎన్నికల అధికారుల శిక్షణ తోపాటు ఎన్నికల సంబంధించి అన్ని సర్వం సిద్ధం చేసినారు. ఒక ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించడంతో అధికారులు ఎలాంటి తప్పులు దొరకకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు పకడ్బందీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. కాగా కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ పట్టబద్రుల, టీచర్స్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రభుత్వం నుండి వెలువడగానే అధికారులు అప్రమత్తం అవడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వ్యూహాలను రచిస్తున్నారు. అనేకమంది పట్టభద్రులకు టీచర్స్ లకు నామినేషన్ వేయగా కొందరు తమ సన్నిహితులతో విత్ డ్రా చేయించారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా.. నరేందర్ రెడ్డిని గెలిపించండి..

### ఎమ్మెల్యే రేవూరి, ప్రణవ్‌ల పిలుపు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా విద్యావేత్త, నిరుద్యోగ యువతి, యువకులు కష్ట సుఖాలు తెలిసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం పోటీకి నిలపడం జరిగింది. పట్టభద్రుల పక్షాన నరేందర్ రెడ్డి రేపు ప్రశ్నించే గొంతుకగా, మీకు అండగా నిలుస్తాడని వరంగల్ జిల్లా పర్కాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి పట్టభద్రులకు పిలుపునిచ్చారు. గురువారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట మండల కేంద్రాలలో ప్రకాష్ రెడ్డితో, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు పట్టభద్రులను ప్రత్యేక్షంగా కలిసి విజ్ఞప్తి చేసారు.

10లో..

# ఏసీబీకి చిక్కిన మంథని సర్వేయర్

### రైతు వద్ద 3000 తీసుకుంటూ దొరికిన వైనం

మంథనిరూరల్, ప్రభాతవార్త : మంథని రెవెన్యూ కార్యాలయంలో ఏసీబీ దాడులతో కలకలం రేగింది. భూమి సర్వే రిపోర్ట్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన ల్యాండ్ సర్వేయర్ రెడ్ హ్యాండెడ్ గా గురువారం రాత్రి ఏసీబీకి చిక్కాడు. ఏసీబీ డిఎస్పి వివి రమణమూర్తి కథనం ప్రకారం మంథని మండలం రెవెన్యూ సర్వేర్ గా పని చేస్తున్న జాటోతు గణేష్ మంథని రెవెన్యూ గ్రామ శివారులోని రెడ్డి చెరువు వద్ద సర్వేనెంబర్ 814 /డి /1, 815/సి సర్వే నెంబర్ల ఒక ఎకరం భూమిని కొలిచేందుకు రైతు సువర్ణ క్రాంతి దగ్గర రూ.17వేల డిమాండ్ చేశారు. ఈనెల 5న తొమ్మిది వేల రూపాయలు తీసుకున్నాడు.



2 లో..

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

కాగా ఉమ్మడి జిల్లాలో మొత్తం ఓటర్లు 355159 మంది ఉన్నారు. జగిత్యాల జిల్లాలో 35 281 , కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 61 37, మంచిర్యాల జిల్లాలో 30 921, అదిలాబాద్ జిల్లాలో 14,935, నిర్మల్ జిల్లాలో 17141, నిజాంబాద్ జిల్లాలో 31574, కామారెడ్డి జిల్లాలో 16410, పెద్దపల్లి జిల్లాలో 31037, కరీంనగర్ జిల్లాలో 71545, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 22397, సంగారెడ్డి జిల్లాలో 25652, మెదక్ జిల్లాలో 12472, సిద్దిపేట జిల్లాలో 32589, హనుమకొండ జిల్లాలోని కొంత భాగం4585, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 24 83 మంది ఓటర్లు ఉన్నారు.

అలాగే టీచర్స్ మొత్తం ఓటర్లు 27088 ఉన్నారు అందులో జగిత్యాల జిల్లాలో 1769, కొమురం భీం ఆసిఫాబాద్ 470 మంచిర్యాల జిల్లా 1664, అదిలాబాద్ జిల్లా 15 93 నిర్మల్ జిల్లా 1966 నిజాంబాద్ జిల్లా 3751 కామరెడ్డి జిల్లా 2011 పెద్దపెల్లి జిల్లా ఒకవైపు ఒక 11 11

కరీంనగర్ జిల్లా 4035 రాజన్న సిరిసిల్ల జిల్లా 950 సంగారెడ్డి జిల్లా 26 90 మెదక్ జిల్లా 13 47 సిద్దిపేట జిల్లా 32 12 హన్మకొండ జిల్లాలోని కొంత భాగం 166, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 83 మంది ఓటర్లు ఉన్నారు. ఉన్నతాధికారులు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగులకు శిక్షణ ఇప్పటికే పూర్తి చేశారు. కాగా జగిత్యాల జిల్లాలో 260 మంది సిబ్బంది ఎన్నికలలో పాల్గొనగా అందులో సెక్టోరల్ ఆఫీసర్స్ 12 మంది రూట్ ఆఫీసర్స్ 12 మంది తో పాటు పిఓలు 65 ఏపీవోలు 65 ఓపిఓలు 160 మంది వరకు ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. కాగా జిల్లాలో పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లో 51 టీచర్స్ పోలింగ్ స్టేషన్లో 20ఏర్పాటు చేయగా 23 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు.

కాలం జగిత్యాల జిల్లాలో ఎన్నికలు పకడిబందుగా నిర్వహించేందుకు 233 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. అందులో ఇద్దరు డిఎస్పీలు సిఐలు ఆరుగురు ఎస్సైలు 19 మంది, నియమించగా పోలీస్ కానిస్టేబుల్ 203 మంది, డిపి సీలు 18 మంది హోంగార్డులు 46 మంది విధులు నిర్వహించనున్నారు.

కాగా ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27వ తేదీన జరగనుండగా ఎన్నికల సమయం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నారు, ఓట్ల లెక్కింపు మార్చి 3 తేదీ నుండి 8 తేదీ వరకు లెక్కించనున్నారు. కాగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఉన్నత అధికారులు పూర్తిస్థాయిలో పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుతోపాటు ఓటర్ లిస్టు ఫైనల్ చేసి విడుదల చేశారు, అలాగే ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ పూర్తి పూర్తి చేశారు ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో అధికారులు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసుకున్నారు

## ఏసీబీకి చిక్కిన మంథని సర్వేయర్

మొదటి పేజీ తరువాయి..

మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ ని ఆశ్రయించాడు. మరో మూడు వేలు రెండవ వాయిదాగా గురువారం ఇస్తానని ఫోన్ చేయగా సర్వేయర్ ఆఫీసుకు కాకుండా బస్టాండ్ కు రమ్మని బాధితునికి చెప్పాడు దీంతో బాధితుడు రూ. 3000 బస్టాండ్ లో సర్వేయర్ గణేష్ కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మంథని పట్టణంలో చాలా రోజుల తర్వాత ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో ఉద్యోగుల్లో ఒకసారిగా కలకలం రేగింది. ఈ దాడుల్లో ఏసీబీ సిఐలు తిరుపతి కృష్ణ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, కానిస్టేబుల్ శ్రీకాంత్, హోంగార్డులు అశోక్, సంతోష్ లు ఉన్నారు.

## రోజు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో కృషి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యచరణ చర్యలు చేపట్టామని, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తున్నామని టీజీఎన్ పీడీసీఎల్ ఇంచార్జీ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) సదర్ లాల్ అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ డివిజన్ లోని పలు సబ్ స్టేషన్లను సందర్శించి పనుల ప్రగతిని పరిశీలించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో రాబోయే మూడు నెలల్లో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని అన్నారు. ముందస్తుగా లోడ్ పెరిగే ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించి కొత్తగా ట్రాన్స్ ఫార్మర్లు 45 ఏర్పాటు చేశామని, 36 ట్రాన్స్ ఫార్మర్ల సామర్ధం కూడా పెంచామని, మిగతా వాటి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆ పనులను ఫిబ్రవరి నెలలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఎలబాకలో 33/11 కెవి సబ్ స్టేషన్ కొత్తగా ఎన్1నెం. 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ నెలకొల్పామని అన్నారు. నూతన 33/11 కేవి సబ్ స్టేషన్ లు హుజురాబాద్, అమ్మనగుర్తి, కోరపల్లి లో ఏర్పాటు చేసిన వాటి పనులు జరుగుతున్నవని, త్వరితగతిన పనులు పూర్తి చేసి సర్వీస్ లోకి తీసుకోవాలని అన్నారు. విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైన్(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 5 నెం. ఎస్ ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాటుకు పనులు జరుగుతున్నవని, అవసరం మేరకు కొత్త ఫీడర్ల ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని, ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఆపరేషన్ మేక రమేష్ బాబు, డిఈ ఆపరేషన్ హుజురాబాద్ ఎస్. లక్ష్మా రెడ్డి, డిఈ కన్స్ట్రక్షన్ చంద్రమోళి పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన.....

తిమ్మాపూర్ ప్రభాతవార్త :

మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారము అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ శాతావాహన యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు ప్రపంచంలో ప్రతి ఒక్కరు వినియోగదారులేనని, ప్రతి ఒక్కరూ వినియోగదారులరక్షణ చట్టంలోని అంశాలను తెలుసుకోవాలని, తద్వారా వారి హక్కులను తెలుసుకొని ముందస్తుగా వస్తువులు కొనుగోలు చేసే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.తప్పనిసరిగా వస్తువుల కొనిగోలు బిల్లు తీసుకొని బద్రపర్చుకోవాని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండి ఇతరులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అడ్వకేట్ మల్లయ్య గౌడ్,నలువాలా రాజేందర్,డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి ప్రిన్సిపాల్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### జమ్మికుంట సిఐ వరంగంటి రవి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జమ్మికుంట సిఐ వరంగంటి రవి అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జమ్మికుంట బాలికల, కోరపల్లి ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల బృందంచే జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని, మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు మంచి అవగాహన కల్పించి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదని, అలాంటి కార్యక్రమాలపై యువత ఎల్లప్పుడూ ముందుండి మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఒకప్పుడు పట్టణాల్లో, నగరాల్లో మాదక ద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే యువత నేడు చాప కింద నీరు లాగా డ్రగ్స్, గంజాయి లాంటి పదార్థాలు నేడు పల్లెల్లోకి చేరుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం వలన ఉత్తరాది రాష్ట్రాల నుండి జమ్మికుంటకు గంజాయి, మాదక ద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని నేడు విద్యార్థులకు యువతకు చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఇలాంటి కేసులు ఎన్నో మా దృష్టికి వచ్చాయని, గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడడని, ఆ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని, ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు గురై మృత్యువాత పడుతున్నారని తెలిపారు. యువకులు, విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. హేమలత, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానందం, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, బాలుర పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలి..

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరచారి.

మానకొండూర్. ప్రభాతవార్త:

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర్ చారి మాట్లాడుతూ గంగిపల్లి గ్రామంలోని పట్టభద్రులు బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి కే ఓటేసి గెలిపించాలని కోరారు. గతంలో పది సంవత్సరాల కేసీఆర్ పాలనను ప్రజలు చవిచూశారని విద్యార్థులకు ఒరిగిందేమీ లేదని ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులను మోసగిస్తూనే ఉందని ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యార్థులకు యువతకు చేసింది ఏమీ లేదన్నారు. పట్టబద్రుల సమస్యల పరిష్కారం బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తోనే సాధ్యమన్నారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతి రాజు, బూత్ అధ్యక్షులు దేవేందర్ పాల్గొన్నారు

## మంత్రి కొండ సురేఖ కి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేసిన రాజన్న ఆలయ ఈఓ వినోద్

### -- రాజన్న ప్రసాదం, ఆశీర్వచనం అందజేసిన అర్చకులు



వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా జరుగుతుంది. ఈ మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కి, రెవిన్యూ ఇండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఐఏఎస్, సిఎం సలహాదారు శ్రీనివాస రాజు, రిటైర్డ్ ఐఏఎస్ , లా సెక్రెటరీ తిరుపతి రెడ్డి లకు ఆలయ ఈఓ కె. వినోద్, ఆలయ అర్చకులు మహా శివరాత్రి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## వేములవాడ మహా శివరాత్రి ఉత్సవ కమిటి ఏర్పాటు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజశ్వర స్వామివారి దేవస్థానంలో ఈనెల 25 నుండి 27 వరకు జరిగే మహా శివరాత్రి జాతర వేడుకల ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 29 మంది సభ్యులతో కూడిన ఉత్సవ కమిటి ఏర్పాటు చేశారు. ఈనెల 23 నుండి 28 వరకు కమిటి సభ్యుల పదవీ కాలం కొనసాగనుంది. పూర్తి వివరాలతో కూడిన ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఈ. శ్రీధర్ కమిటీ సభ్యులుగా అనుముల చంద్రం, వడ్డేపల్లి వెంకట రమణ, రాజిరెడ్డి, విజయ లక్ష్మి, సాగరం వెంకటస్వామి, పాత సత్య లక్ష్మి, కూరగాయల కొమురయ్య, సంద్రగిరి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూము సంతోష్, వకులాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, సంగ స్వామి, జగన్ మోహన్ రెడ్డి, చేపూరి గంగయ్య, చింతపల్లి రామస్వామి, కాయతి నాగరాజు, తొట్ల అంజయ్య, ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్న మల్లేశం, ఒలిమినేని నిత్యానందరావు, గొట్టే ప్రభాకర్, బుస్సా దశరథం, తాటికొండ పవన్, ముప్పిడి శ్రీధర్, సుగూరి లక్ష్మి, తోట లహరి పేర్లతో ఉత్తర్వులు వచ్చాయి.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జీ డా. చెన్నమనేని

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

ఆరేపల్లి గ్రామంలోని బిజెవైఎం నాయకులు సోలేంక అరవింద్ చెల్లెలి వివాహ మహోత్సవం, వేములవాడ పట్టణంలోని ఎర్ర శ్రీనివాస్ కుమారుని వివాహ మహోత్సవాలలో బిజెపి రాష్ట్ర నాయకులు, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ చెన్నమనేని వికాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు ఏర్రం మధు నాయనమ్మ అనారోగ్యం తో మరణించగా వారిని, అనంతరం వేములవాడ అర్బన్ మండలం శాభాష్‌పల్లి గ్రామానికి చెందిన విఓఏ కట్కూరి కవిత రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్, బిజెపి సీనియర్ నాయకులు లింగంపల్లి శంకర్, సంతోష్ యాదవ్, లక్ష్మణ్, జింక శేఖర్, నరసింగోజు శంకర్, పోచంపల్లి భాను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి జాతర సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు

**- సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



మహా శివరాత్రి జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం, విఐపి, వివిఐపి, జనరల్ పార్కింగ్, శివార్చన, ధర్మగుండం, కళ్యాణకట్ట, క్యూ లైన్స్, బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణంతో పాటు మొదలగు ప్రాంతల్లో చేస్తున్న ఏర్పాట్లను పోలీస్, ఆలయ అధికారులతో కలసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.... దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 25 నుండి 27 వరకు జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా, జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన అలయంతో పాటుగా అనుబంధ ఆలయాల వద్ద పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈసంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే ఆవకాశం ఉన్నందున ఆలయ ప్రాంగణం, విఐపి, వివిఐపి, జనరల్ పార్కింగ్, శివార్చన, ధర్మగుండం, కళ్యాణకట్ట, క్యూ లైన్స్, బద్ది పోచమ్మ అలయంతో పాటుగా ఇతర ప్రాంతాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సులువుగా దర్శనం అయ్యేలా పట్టణంలో ప్రధాన మార్గాలలో రూట్ మ్యాప్, ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎస్పి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్ఐ రాజు, ఈఈ రాజేష్, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పట్టభద్రుల పక్షం ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ గా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి పట్టభద్రుల కు పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తలు మరియు గ్రాడ్యుయేట్ ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి మద్దతు తెలిపిందని గ్రాడ్యుయేట్లు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యతో రాష్ట్ర పేరెంట్స్ ను ఆర్థికంగా దోచుకుంటున్న క్రమంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది దేశంలోని ముఖ్యమైన వైద్య విద్యలో, ఐఐటి కళాశాలలో ప్రముఖ ఉద్యోగ సంస్థల్లో అగ్రశ్రేణి లో నిలబెట్టడానికి తన వంతు కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తు తన భవిష్యత్తుగ భావించి శ్రమించిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ గా గెలిస్తే పట్టభద్రుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడి హక్కులు సాధిస్తారని ఆయన వివరించారు. కరీంనగర్ జిల్లా తో పాటు చుట్టుపక్కల ఉన్న విద్యార్థులంతా నరేందర్ సార్ ట్యూషన్ చెప్తేనే తాము విద్యలో రాణిస్తామనే భావనతో వందలాదిగా సార్ ట్యూషన్ లో చేరిన విద్యార్థుల భవిష్యత్తు కోసం తను పీహెచ్డీ లాంటి ఉన్నత విద్యను త్యాగం చేసి తన విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దిన త్యాగశీలి



నరేందర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని పట్టభద్రుల ఎమ్మెల్సీ గా గెలిపించి ప్రజా పాలనను మరింత ముందుకు తీసుకు పోవాలని ఆయన పట్టభద్రుల ను కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నాయకులు గౌతమ్ గోవర్ధన్, కే.కనకరాజు, ఆరెల్లి పోషం, సంకె అశోక్, మానాల శ్రీనివాస్, పడాల కనకరాజు, మణికంఠ రెడ్డి, తాళ్లపల్లి మల్లయ్య, కడారి సునీల్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, తొడుపునూరి రమేశ్ కుమార్, సాదుల శివ, ఆసాల నవీన్, శేఖర్ , తిరుమల, రణవేణి సుధీర్ కుమార్, నాగరాజు శ్రీధర్, భార్గవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


# రైలు ప్రమాదంలో యువతి మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన అయేషా అఫ్రీన్ (34) అనే యువతి గురువారం ఉదయం జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ఆగి ఉన్న గూడ్స్ ట్రైన్ కింది నుండి రైలు పట్టాలు దాటుటకు ప్రయత్నించగా ట్రైన్ కదులుట వలన ట్రైన్ కింద పడి మృతి చెందినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారం తిరుపతి తెలిపారు. రైలు కదలడంతో కాళ్ళు తెగినందున అంబులెన్సులో ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా వైద్యులు పరీక్షకించి మృతి చెందినట్లు నిర్ధారించారని తెలిపారు. రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షున్ని కలిసిన నాయకులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన రెడ్డబోయిన గోపన్నను బిజెపి నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బిజెపి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా రెడ్డబోయిన గోపన్నకు ఈ సందర్భంగా వారు శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో రామన్నపేట బూత్ అధ్యక్షుడు సుదగోని సాయికృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడు గుడిసె మల్లయ్య, బుర్ర ఆంజనేయులు గౌడ్, గుడిపాటి సుమన్, ఎర్ర మల్లేష్ తదితరులున్నారు.

# సిపిఐ కి పూర్వ వైభవం కోసం గడప గడపకు సిపిఐ

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

ఓదెల ప్రభాత వార్త:

. ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కామ్రేడ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిజం , లేని నిజం సిద్ధాంతాలతో పునాదులు వేసుకున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరములు అవుతున్న తరుణంలో ఆనాడు కార్మిక, రైతు, యువజన , విద్యార్థి , మహిళ, కళాకారుల సంఘాలు పెట్టి ప్రజలను చైతన్యవంతులను చేసి జాగిర్దారులు జమీందారులు దొరల పెత్తందారి వ్యవస్థ వెట్టి చాకిరి వ్యవస్థను రూపుమాపటానికి సిపిఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందని దున్నేవాడికే భూమి కావాలని ఎన్నో పోరాటాలు చేసి పేదవారికి భూములు పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ అని పార్టీ స్థాపించి 100 సంవత్సరములు అవుతున్న తరుణంలో పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి గతంలో కనగర్తి గ్రామం తో పాటు ఓదెల మండలంలో కూడా పార్టీ బలంగా ఉండి ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్ కడారి సునీల్ మండల సహాయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

# వ్యాపారం ముసుగుతో సాగుతున్న గంజాయి ముఠా గుట్టు రట్టు

**-22 మందిపై కేసు, -11 మంది అరెస్ట్**

**-పరారీలో ముఠా నాయకునితో సహా 11 మంది**

**-రూ.11.75లక్షల విలువజేసే 23.5కిలోల గంజాయి పట్టివేత**

**-వివరాలను వెల్లడిరచిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమరాల వ్యాపారం ముసుగులో సాగుతున్న గంజాయి ముఠా గుట్టును డిసిపి భాస్కర్ ఆధ్వర్యంలో మంచిర్యాల పోలీసులు రట్టు చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. సిసి కెమరాల వ్యాపారం ముసుగులో గంజాయి వ్యాపారం చేస్తున్న 22 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో 11 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అరెస్టయిన వారిలో మంచిర్యాలకు చెందిన ఇరుగురాళ్ల సతీష్ కుమార్, మహ్మద్ సమీర్, ఒక మైనర్, బీమ అనుదీప్, మొహమ్మద్ అబ్దుల్ ఉబేద్, కరీంనగర్‌కు చెందిన అర్జున్‌బాబు రావు చౌహాన్, మహ్మద్ అజీజ్, మంచిర్యాలకు చెందిన జాడి రాఘవేంద్ర స్వామి, సిసిసి నస్పూర్‌కు చెందినన గూడురు రాము, మంచిర్యాలకు చెందిన ఎస్‌కె.అథూహుర్, ఎస్‌కె.సమీర్ ఉన్నట్లు తెలిపారు. ముఠా నాయకునితో సహా మరో 11 మంది సోమ ప్రవీణ్, తగరపు రాజు, తగరపు శృతి, తగరపు వినయ్, రామాలయం రాకేష్, శ్రీధర్, మున్నీ, వికలాంగుడు చింటూ, అల్మేకర్ శ్యామ్, క్వార్టర్ సాయి, సోహెల్ పరారీలో ఉన్నారని తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.11.75లక్షల విలువజేసే 23.5కిలోల గంజాయి పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా 11 మ్కుబెల్ ఫోన్లు, 5 ద్విచక్రవాహనాలు, ఒక ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మంచిర్యాల ఐబి ఎక్స్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాంప్లెక్స్ కింద సెల్లార్‌లో సోమ ప్రవీణ్ కుమార్‌కు సంబంధించి వై ఇన్ఫో సొల్యూషన్స్ సిసి కెమరాల షాప్ గోదాంలో గంజాయి నిల్వ ఉందనే నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి పోలీసులు వెళ్లి చూడగా, కొంత మంది అనుమానాస్పదంగా ఉండగా వారిని అదుపులోకి తీసుకని విచారించి, పరిసరాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో అక్కడ ఉన్న ప్యాక్ చేయబడిన కాటన్ బాక్సలలో కనిపించగా, వాటిని పరిశీలించి చూడగా, అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారని, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరుగుతుందని సిపి తెలిపారు. ఈ ముఠాను పట్టుకోవడం చాకచక్యంగా వ్యవహరించిన మంచిర్యాల టాస్క్ ఫోర్స్ పోలీసు సిబ్బందిని సిపి అభినందించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, డిసిపి అడ్మిన్ రాజు, ఎసిపి స్పెషల్ బ్రాంచ్ రాఘవేంద్ర, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఇన్‌స్పెక్టర్ ప్రమోద్, టాస్క్‌ఫోర్స్ సిఐ రాజ్‌కుమార్, ఎస్‌ఐలు లచ్చన్న, ఉపేందర్, మంచిర్యాల ఎస్ఐ కిరణ్ కుమార్ ఉన్నారు.

## డాక్యుమెంట్స్ పోయినవి

కరాబు స్వర్ణలత పేరుతో ఉన్న, భూమి పట్టాదారు పాసు బుక్, రిజిస్ట్రేషన్ పేపర్లు,180/2021 నెంబర్ గల డాక్యుమెంట్లు కమలాపూర్ నుండి హుజురాబాద్ కు, వెళ్లే ప్రయాణంలో, పోయినవి, ఇట్టి విషయంపై తేదీ 20/02/2025 రోజున కమలాపూర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగినది.

# అక్రమంగా జరుగుతున్న మట్టి త్రవ్వకాల పరిశీలన

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణ శివారులోని ఏసుకొని గుట్ట ప్రాంతంలో అక్రమంగా మట్టి తవ్వకాలను ఆర్డీవో జీవాకర్ కలిసి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు. అక్రమ మట్టి తవ్వకాలు ఉపయోగించిన జెసిబిని ఆ ప్రాంతంలో చూసి దానిని సీజ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. అక్రమ మట్టి రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఏసుకొని గుట్ట ప్రాంతంలో 1254 సర్వే నెంబర్ లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలోని పలు విభాగాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులు రిజిస్టర్లను ఇంటి పన్ను రికార్డులను పరిశీలించి, 100 ఇంటి పన్ను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో కిషన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండలం ప్రజ పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులతో సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 శాతం ఇంటి పన్ను కచ్చితంగా వసూలు చేయాలని అన్నారు. మేడిపల్లి మండలం లోని ఆయా గ్రామాల వారీగా ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో కచ్చితంగా 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు. మార్చి 8 వరకు ప్రతి గ్రామంలో ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బోర్ వెల్స్ చేతి పంపు లు 3 హెచ్పి మోటార్స్ సింగల్ ఫేస్ మోటార్స్ ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మేడిపల్లి, భీమారం రెండు మండలాలు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకువలని పంచాయతీ



కార్యదర్శులకు సూచించారు. నర్సరీలు కంపోస్ట్ యార్డ్ వాటర్ ప్లాంటేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి ప్రతి గ్రామంలో ట్రాక్టర్లు తిరగాలని చెత్త సేకరణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో, జీవాకర్ రెడ్డి డిపిఓ, మధన్ మోహన్, ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అహాన్ని విడిచి పెడితేనే దైవత్వం

**శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



నేను నాది అనే అహాన్ని విడిచి పెడితేనే దైవత్వానికి దగ్గరవుతామనే తత్వాన్ని ఖిలింగఖి రూపంలోని ఈశ్వరుడు మనకు అనుగ్రహిస్తున్నారని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శ్రీలింగ మహాపురాణ సప్తాహంలో భాగంగా గురువారం రెండవ రోజు ప్రవచనం కొనసాగింది. ఈ సందర్భంగా శర్మగారు మాట్లాడుతూ జీవన గమనంలో సృష్టి ద్వారా మనకు అందించబడిన ప్రతిదీ శూన్యమే అనే తత్వాన్ని శివుడు అందించాడన్నారు. మాఘ బహుళ త్రయోదశి అర్ధరాత్రి లింగ రూపంలో శివుడు అవతరించాడని, అందుకే ఆ పవిత్ర రోజును మనం శివరాత్రి అంటున్నా మన్నారు. లింగ రూపంలో అవతరించిన శివుడే, జ్యోతి రూపంలో, అదేవిధంగా ఐదు ముఖాలతో కొలువై ఉన్నాడని వివరించారు. సత్య రూపంలో దేనికి లొంగకుండా అఘోరునిగా శివుడు అవతరించాడని, దక్షిణ ముఖంతో ఉండే దేవాలయంలో పరమేశ్వరుడు అఘోరునిగా పూజలు అందుకుం టారన్నారు. చతుర్ముఖుడైన బ్రహ్మ సృష్టి కారకునిగా వ్యవహరిస్తే, ఆ సృష్టిని విష్ణుమూర్తి పరిపాలి స్తున్నాడని, శివుడు లయకారునిగా ఉంటూ ఈ సృష్టిని సమతుల్యం చేస్తున్నా డన్నారు. ఇదంతా శివుని ఆజ్ఞతోనే ఈశ్వరేచ్ఛగా జరిగే సృష్టి ధర్మమని ఖిలింగ మహాపురాణంఖి ద్వారా వేదవ్యాస భగవానులు మన జాతికి వివరించారని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష, కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్, స్వర్ణకార సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఇందూరి ప్రసాద్, బెజ్జారపు చందు, నిర్వాహకులు శక్కరి వెంకటేశ్వర్, నీలి కాశీనాథ్, పిన్నంశెట్టి భానుమూర్తి, మంచాల రాజలింగం, పొద్దుటూరి జలంధర్, కూరగాయల శ్రీహరి, వొటారి చిన్న రాజన్న, గంప శివకుమార్, అల్లాడి మహేష్, మేడి కిషన్, శక్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణానికి చెందిన వ్యాపారవేత్త ఎక్కల దేవి రాంకిషన్ అత్త కాచర్ల గంగుబాయి ఈరోజు మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ముందుగా గంగుభాయి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సమీర్, బోండ్ల రాజారెడ్డి లు ఇటీవలమరణించగా వారి కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జువ్వాడి వెంట కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి మాజీ సర్పంచ్ పల్లి తుక్కయ్య, గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, సారుగు సురేష్,గోపు సురేష్, చొప్పరి నారాయణ, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం తదితరులున్నారు.

# ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో జీవాకర్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి గా కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 100 పన్నులు వసూలు అయ్యేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎ డీఓ వోదెల రామకృష్ణ , ఎంపీవో కృపాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## సమ్మర్ యాక్షన్ ప్లాన్

మేడిపల్లి, ప్రభాతవార్త:



కోరుట్ల రూరల్ ఏ డి ఈ రఘుపతి ఆధ్వర్యంలో భీమారం మండలంలోని గోవిందారం, పసునూర్, మోత్కూరావుపేట గ్రామాల్లో గురువారం యాక్షన్ ప్లాన్ నిర్వహించారు. రాబోయే వేసవి దృష్ట్యా మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకై సుమారు 10 లక్షలు ఖర్చుతో విద్యుత్ శాఖ ద్వారా 6 సింగిల్ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసి ప్రారంభం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నెగూడెం ఏ ఈ అశోక్, సబ్ ఇంజనీర్ హరిప్రసాద్, సిబ్బంది యూసఫ్, రాజేష్, రాజేందర్, జలంధర్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య ఫేర్వెల్ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని జీఎస్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఫేర్వెల్ పార్టీలో పాల్గొన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఫేర్వెల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నలువల శేఖర్ రెడ్డి, ముసిపట్ల రాజేందర్, ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేతలు గారు మాట్లాడుతూ యువత చేతుల్లోనే రాష్ట్ర,దేశ భవిష్యత్తు ఉందని, రాష్ట్ర,దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగితే గురువులకు గౌరవంతో పాటు తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చినట్లేనన్నారు. గొప్ప ప్రయోజకులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కళాశాల యాజమాన్యం బాటలు వేయాలని విద్యార్థులంతా ఒక లక్ష్యం ఏర్పరచుకొని వాటిని నెరవేర్చుకునే దిశగా పని చేయాలని తెలిపారు. కులం, మతం అంటూ ఎలాంటి కక్షలకు పోకుండా అందరూ స్నేహభావంతో మెలగాలన్నారు. రానున్న రోజుల్లో జరగబోయే పరీక్షల్లో మంచి మార్కులు సాధించి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## లైబ్రరీ సైన్స్ విభాగంలో జాతీయసదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయం, లైబ్రరీసైన్సు విభాగ ఆధ్వర్యంలో ఒకరోజు జాతీయ సదస్సు వన్‌నేషన్ వన్ సబ్స్క్రిప్షన్ అనే అంశంపై ఈనెల 21వ తేదిన సెనెట్ హాల్‌లో నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయ మెంబెర్ ఇంచార్జ్ ఆచార్య సి.జె.శ్రీలత, లైబ్రరీ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ బి. రాధికరాణి సంయుక్తంగా తెలిపారు. 21వ తేది ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, కీలక ఉపన్యాస కర్తగా ఇంఫ్లిబినెట్ సంచాలకులు ఆచార్య దేవిక పి.మదల్లి వ్యవహరిస్తారని, గౌరవ అతిథులుగా డీన్ ఆచార్య టి.మనోహర్, ఆచార్య జి.హనుమంత్, ఆచార్య పి.అమరావేణి, ఆచార్య జి.సమ్మయ్య, ఆచార్య ఎం. శ్రీనివాస్ వ్యవహరిస్తారని వెల్లడించారు.

# కాంగ్రెస్ అంటేనే కరువు,కన్నీళ్లు

- యూరియా కొరత దురదృష్టకరం
-మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త :



కాంగ్రెస్ పాలన అంటేనే కరువు, కన్నీళ్ళకి కేరాఫ్ అని మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో గురువారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత సురేష్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక గా రైతును భావించే ఈ దేశంలో తెలంగాణ ప్రభుత్వ పాలనలో రైతు దుస్థితి అత్యంత దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలను కాపాడుకు నేందుకు అవసరమైన ఎరువులు, నీరు లేక రైతులు అరిగోస పడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరమన్నారు. కేసీఆర్ పాలనలో సకాలంలో ఎరువులు, విత్తనాలు, నీళ్లు, కరెంట్ అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ కు ఓటేస్తే గోస పడుతారని, రైతులకు రుణమాఫీ, రైతు బంధు రాదని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ముందే చెప్పారని పేర్కొన్నారు. పంటల వివరాలు అధికారుల వద్ద లేకపోవడం, ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి కరువవడం వల్లే పంటలకు సాగునీరు అందడం లేదని అదే విధంగా యూరియా కొరత తీవ్రంగా ఉందని వసంత ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమీక్ష జరిపి యూరియాను అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. కేసీఆర్ పై ఉన్న కోపాన్ని రైతులపై చూపించవద్దని వసంత విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, సందీప్ రావు జగిత్యాల పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద రావు, నాయకులు కమలాకర్ రావు ,కల్లూరి హరీష్,గంగారెడ్డి,ఆది రెడ్డి, తదితరులున్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ను టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్,గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు..గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తమ అసోసియేషన్ సభ్యులుగా ఉండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు హరి ఆశోక్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్ లో ఆర్థిక శాఖ కార్యదర్శిని కలువగా స్పందిస్తూ దశలవారీగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటిని మంజూరు చేస్తామని ,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక , తప్పకుండా అంశాల వారీగా బిల్లులను చెల్లిస్తామని టీపెన్షనర్ల రాష్ట్ర నాయకులకు ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,, కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్ , జిల్లా , డి విజన్ , మండలాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా పనిచేయాలి

- అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



యువతకు ఉపాధి కల్పించ డంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ స్కిల్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశములో జిల్లాలో ఉన్న పరిశ్రమలకు/ సంస్థలకు అనుగుణంగా యువతకు ఎలాంటి స్కిల్ లో తర్ఫీదు ఇస్తే త్వరగా ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉంటుంది అనే అంశాలను చర్చించడం జరిగినది. జిల్లా అదనపు కలెక్టర్ లత డిస్ట్రిక్ట్ స్కిల్ కమిటీ సభ్యులకు జిల్లాలో పరిశ్రమలకు అనుగుణంగా మరఎల్, ఎలాంటి నూతన పరిశ్రమలు నెలకొల్పుటకు అవకాశం ఉంటుంది అనే అంశాల గురించి పలు సూచనలు చేయడం జరిగినది. ఈ సమావేశం ఈ క్రింది జిల్లా అధికారులు పాల్గొనడం జరిగినది. బి. సత్యమ్మ ఉపాధి కల్పన అధికారి/ డిస్ట్రిక్ట్ స్కిల్ కమిటీ కన్వీనర్, డి. ఆర్. డి ఒ, ఎస్ సి, బిసి, మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, మెప్మా, పరిశ్రమల అధికారి, లేబర్ ఆఫీసర్, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్, లీడ్ బ్యాంక్ మేనేజర్, రాయికల్ మున్సిపల్ కమిషనర్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, చెన్నకేశవ రైస్ మిల్లర్స్ అసోసియేట్ , రఘుపతి ఎన్ జిఒ. పాల్గొనడం జరిగినది.

## మీసేవ కేంద్రాల్లో రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటాం

ఈడీఎం శ్రీకాంత్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మీ సేవా కేంద్రాల సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు.గురువారం మొగుల్లపల్లి, చిట్యాల మండల కేంద్రాలలో మీ సేవ కేంద్రాలని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

రాయికల్ ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు.గురువారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే మండలంలోని ఇటిక్యాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 153 మందికి కంటి పరీక్షలు చేయగా 36మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యుతో సహ తరలి వెల్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుముల గ్రామాల్లో విస్తరించాలన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 2036 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం శ్రీని ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మ్యాకల రమేష్,కొమ్ముల ఆది రెడ్డి,బత్తిని భూమయ్య,కాటిపల్లి రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు బొడుగం అంజిరెడ్డి,కనపర్తి శ్రీనివాస్, మండలజు శ్రీనివాస్,బెక్కెం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,వైద్యులు ప్రభాకర్,ల్యాబ్ టెక్నీషియన్ లు అంది రంజిత్,కటకం లవకుమార్,రాజేందర్,పంచాయతీ కార్యదర్శి రాజేష్,విడిసి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి,నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి,కొల్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## మెగా ఎన్ఎస్‌వీ క్యాంపు విజయవంతం

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ కోసం మెగా ఎన్ఎస్‌వీ (నాన్ స్కాల్పల్ వాసెక్టమీ) శాస్త్రచికిత్స శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశికాంత్ రెడ్డి, ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ ప్రత్యేక శిబిరంలో డాక్టర్ యాకుబ్ పాషా మోటిమోడ్ విధానంలో కోతకుట్టులేని శస్త్రచికిత్సలు నిర్వహించారు. మొత్తం 41 మంది పురుషులకు ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స చేయడం జరిగింది. క్యాంప్ నిర్వహణను కోఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్ పర్యవేక్షించగా, శిబిరం విజయవంతంగా పూర్తి అయ్యింది. ఈ శిబిరం ద్వారా పురుషుల కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించేందుకు వైద్య బృందం ప్రత్యేకంగా శ్రద్ధ వహించారు.

## శ్రీ చైతన్యలో పాద పూజోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాద పూజోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏజీఎం.ఎం రాజు మాట్లాడుతూ పిల్లల యొక్క ప్రేమ అనురాగాలు మరియు తల్లిదండ్రుల యొక్క బాధ్యత మన సంస్కృతి సాంప్రదాయాలు గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ మాధురి మాట్లాడుతూ కుటుంబ విలువల గురించి పిల్లలకు వివరించారు.అనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేసి ప్రతి యొక్క తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థులు తమ యొక్క తల్లిదండ్రులకు పాదపూజోత్సవం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ నాగరాజు,ప్రిన్సిపాల్ సచిన్, పాఠశాల ఇన్చార్జి నరేష్ ,పి ఇ టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎంపీడీవోల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఎంపీడీవోల సంఘం అధ్యక్షుడిగా పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం అసోసియేషన్ జిల్లా శాఖ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు జడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి ఎన్నికల అధికారి గా వ్యవహరించారు.ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా ఎ.శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా బి చిరంజీవి కోశాధి కారిగా వి.రామకృష్ణ ఉపాధ్యక్షులుగా యస్. రమాదేవి,బి లచ్చాలు, జాయింట్ సెక్రటరీగా ఆర్ పద్మావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇ.స్వరూప, ప్రచార కార్యదర్శిగా ఎం శంకర్, ఈసీ మెంబర్లుగా పి. రవీందర్, సి ఎస్ రామ్ రెడ్డి,స్వాతి, కే.ఎస్ వెంకటేశ్వరరావు లు ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఎన్నికల అధికారి గౌతమ్ రెడ్డి తెలిపారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో అందరి సంక్షేమ పథకాలు

**-కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం.**

**-యూరియా కొరత దురదృష్టకరం**

**-జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని, జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆరెస్ జిల్లా పార్టీ కార్యాలయం లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వసంత సురేష్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక గా రైతును భావించే ఈ దేశంలో ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ పాలనలో రైతు దుస్థితి అత్యంత దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు అవసరమైన ఎరువులు, నీరు లేక రైతులు అరిగోస పడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరం అన్నారు. కేసీఆర్ పాలనలో సకాలంలో ఎరువులు, విత్తనాలు, నీళ్లు, కరెంట్ అందజేశారని గుర్తు చేశారు. జగిత్యాల సభలో ఎన్నికల సమయంలో కేసీఆర్ మాట్లాడిన పరిస్థితిలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గోచరిస్తున్నాయని కాంగ్రెస్ కు ఓటేస్తే గోస పడుతారని, రైతులకు రుణమాఫీ, రైతు బంధు రాదని పేర్కొన్నరన్నారు. ఉమ్మడి సారంగాపూర్ మండలంలో ఇటీవల ఎండిన పంటలను చూశామని, టేలెండ్ గ్రామాలకు నీరందించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి, మోరపల్లి లో తూములు మారమ్మత్తు చేయక నీరండే పరిస్థితి లేకపోవడంతో నీళ్లు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సహకార సంఘాల పాలకవర్గలు రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని యూరియా ఇండెంట్ కోసం డబ్బులు కట్టిన యూరియా సరఫరా చేయడం లేదన్నారు.



బఫర్ స్థాక్ నిల్వలు కూడా లేక పోవడం, ఆలోచన చేయకపోవడం సరికాదన్నారు. అధికారులకు పంటల సాగు వివరాలు అందుబాటులో లేకపోవడం వల్లనే యూరియా నిల్వల పై అవగాహనా, అంచనా లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమీక్ష జరిపి యూరియాను అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. కేసీఆర్ గారిపై ఉన్న కోపాన్ని రైతులపై చూపించవద్దని వసంత గారు విజ్ఞప్తి చేశారు. రైతు బంధావుడు రేవంత్ రెడ్డి అని చెప్పి పార్టీ మారిన ఎమ్మెల్యే, రైతులు పడుతున్న ఇబ్బందులపై ద్రుష్టి సారించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతులకు అవసరం అయిన ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు, పంటలు కాపాడుకునేందుకు అవసరం అయిన నీళ్లను విడుదల చేసి పంటలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్లు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, సందీప్ రావు జగిత్యాల బిఆరెస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద రావు, నాయకులు కమలాకర్ రావు ,కల్లూరి హరీష్,గంగారెడ్డి,ఆది రెడ్డి, తదితరులున్నారు.

## జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమానికి కృషి

**- టియూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా**

**- లాయక్ పాషాకు ఘన సన్మానం**

వేములవాడ, ప్రభాతవార్త.



జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం కోసం కృషి చేస్తానని టియుడబ్ల్యూజె రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్ 143 ఎన్నికలలో నూతనంగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సయ్యద్ లాక్ పాషా, టెంజు ప్రధాన కార్యదర్శి అజీంలను గురువారం వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో పట్టణ ప్రెస్‌క్లబ్‌లో గజమాల వేసి, శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలను నిర్వహించారు. యూనియన్ అభివృద్ధి, పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం పాటుపడతానని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. తమను సన్మానించిన పాత్రికేయులకు పేరుపేరుగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి జితేందర్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్, విష్ణు, దేవరాజ్, నాగి సంతోష్, షబ్బీర్, రియాజ్, సంటి రాజేందర్, హరీష్, శ్రీకాంత్, గంగాధర్, ఇమ్రాన్, నయీం, రాజు, గంగాధర్, జునైద్, ఫాహద్, ముషాహిద్, సోహెల్, బాలాజీ, శ్రావణ్ తదితరులున్నారు.


## ప్రారంభమైన కేయూ దూరవిద్య పీజీ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం పోస్ట్ గ్రాడ్యుయేషన్( పీజీ) పరీక్షలు గురువారం నుండి ప్రారంభమైనాయి. ఆర్ట్స్ కళాశాల పరీక్షాకేంద్రంలో నిర్వహించబడుతున్న పరీక్షల నిర్వహణ విధానాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్, డాక్టర్ పద్మజ, దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ లాల్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, పరీక్షలను పరిశీలించారు.

## అక్రమ కట్టడాలపై గ్రామపంచాయితీలో విచారణ

**చందుర్తి ఫిబ్రవరి 20 ప్రభాత వార్త:**



చందుర్తి మండల కేంద్రంలోని అక్రమ కట్టడంపై గురువారం చేపట్టిన విచారణ గంద రగోళంగా మారింది. ఫిర్యాదు దారులు, నిర్మాణ



దారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురువారం చందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో బండి ప్రదీప్ కు మార్ ఆధ్వర్యంలో విచార ణచేపట్టారు. పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోల డబ్బులు తీసుకుని అక్రమ కట్టడాలపై పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేయడాన్ని ఎంపీడీవో తీవ్రంగా పరిగణించారు. ఫిర్యాదులో అదే వార్డుకు చెందిన 14 మంది సభ్యులు సంతకాలు చేయడం పట్ల ఆరా తీశారు. డబ్బులు తీసుకున్నది మీరు నిరూపిస్తారా అంటూ ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రభుత్వ చేతి బోరును అనుకుని రేకుల షేడ్ వేసుకుంటే పట్టించుకోరు కానీ....మేము సంతకాలు పెడితే కేసులు పెడుతారా అంటూ ఎదురు మాట్లాడారు. అంతేకాకుండా ఫిర్యాదుదారుడు సంతకాలు పెట్టుమంటే నమ్మి సంతకాలు । చేశామని, ఫిర్యాదులో ఏముందో చదువుకోకుండా సంతకాలు చేశామని మరి కొందరు చెప్పుకోచ్చారు, అక్రమ కట్టడంపై గురువారం చేపట్టిన విచారణ గంద రగోళంగా మారింది. ఫిర్యాదుదారులు, నిర్మాణదారు లమధ్య కొంత సేపు వాగ్వాదం జరుగడంతో ఉద్రికత్త పరిస్థితి నెలకొంది. దీంతో ఎంపీడీవో వ్యక్తిగత కక్షలు ఉంటే బయటికి వెళ్లి చూసుకోవాలని ఆదేశించారు, కోన శ్రీనివాస్ అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఉ న్నవాటిని కూల్చి వేయాలని పట్టుబట్టారు. అక్రమంగా నిర్మించి రేకుల పేడ్డు వద్ద , పక్కనే బిల్డింగ్ వద్ద రోడ్డు కొలత వేశారు. దీంతో ఎప్పుడో నిర్మించుకున్న వాటిని పట్టించు కోవడం ఏమిటన్న ప్రశ్నలు రావడంతో అధికారులు చేసేది ఏమి లేక వెనుదిరిగారు. నిర్మించే వాటిపై చర్యలు తీసుకోవాలంటూ పాత వాటిని కూల్చి వేయాలని తీర్మాణం చేయడం వెనుక మతులబు ఏమిట న్నప్రశ్నలు వ్యక్తమైయ్యాయి. ఈ విచారణలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఫిర్యాదుదారులు, నిర్మాణాదారులు హజరైయ్యారు.

# మెట్‌పల్లి వార్త



## ఎల్ఐసి ఉద్యోగుల ఒక గంట సమ్మె

మెట్ పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎల్ ఐ సి కార్యాలయం ఎదుట లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థలో మూడవ తరగతి , నాలుగో తరగతి ఉద్యోగులు గురువారం మధ్యాహ్నం ఒక గంట సమ్మె చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎల్ఐసి మూడో తరగతి ,నాలుగో తరగతి ఉద్యోగ నియామకంలో, భారతీయ జీవిత బీమా సంస్థల్లో అతిపెద్ద ట్రేడ్ యూనియన్ అయినటువంటి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ యొక్క గుర్తింపు కొరకు భారతదేశం అంతటా ఎల్ఐసి కార్యాలయంలో మూడో తరగతి నాలుగో తరగతి ఉద్యోగులు ఒక గంట సమ్మెను నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే త్వరలో మూడో తరగతి నాలుగో తరగతి ఉద్యోగుల నియామకాలు చేపట్టి సంఘం గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మెట్పల్లి బ్రాంచ్ యూనియన్ అధ్యక్షుడు తిరుకోవెల శ్రీనివాస్ ,కార్యదర్శి కె. ప్రభాకర్, రత్నాకర్ ,బాబుమియా ,పి. శ్రీనివాస్ ,రాజేష్ గౌడ్ ,వాణి, మోనిక ,రవీందర్ ,శ్రీనివాస్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన మార్కెట్ కమిటీ చైర్మన్

మెట్ పల్లి, ప్రభాతవార్త:



ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ హైదరాబాద్ లో గురువారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలో సమస్యలు విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటగిరి ఉన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా బిజెపి శ్రేణుల ప్రచారం

**మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :**

కరీంనగర్,ఆదిలాబాద్ నిజామాబాద్,మెదక్ బిజెపి పట్టభద్రుల అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మద్దతు ఇవ్వాలని మెట్ పల్లి పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రి లలో గురువారం బిజెపి నాయకులు వైద్యులను కలిసి ఓటు అభ్యర్తించారు. అలాగే పిల్లల వైద్యుడు విద్యాసాగర్ రెడ్డి ని పూదరి శ్రీనాథ్ కలిసి బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి కి ఓటు వేయాలని కోరారు. పట్టణంలో ప్రతి ఒక్క డాక్టర్ దగ్గరికి వెల్లి వారి మద్దతు అంజిరెడ్డి కి ఇవ్వాలని, ఈనెల 27న జరిగే ఎన్నికలలో వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వారిని భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, పట్టభద్రుల పట్టణ కన్వీనర్ సుంకేట విజయ్, చింతల శ్రీకర్ గౌడ్, మిట్టపల్లి కృష్ణమూర్తి, బొడ్ల నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# రోత పుట్టించే రాతలు రాస్తే భవిష్యత్తులో చూస్తూ ఊరుకోం

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ టార్గెట్ చేస్తూ రోత పుట్టించే రాతలు భవిష్యత్తులో రాస్తే ఊరుకోం అని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బరితెగించి ముందుకు పోతుందనడానికి నిదర్శనం వారు మానసిక ఆనందం పొందడానికి సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టింగ్ లు అని అన్నారు. రోత పుట్టించే రాతలు పిచ్చి పిచ్చి ప్రేలాపనలు బిఆర్ఎస్ వారు చేస్తున్నారు అని ఆరోపించారు.సిరిసిల్ల బిఆర్ఎస్ భవన్ కబ్జాకు గురైన ప్రాంతం నుండి ఐఏఎస్ అధికారిని పట్టుకొని అనరానీ మాటలు అనడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఐఏఎస్,ఐపీఎస్ ల సంఘాలు కేటీఆర్ ను వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్చరికలు జారీచేసిన వారి ఆలోచన విధానంలో మార్పు రాలేదన్నారు.రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రధానంగా బిఆర్ఎస్ పార్టీ ద్వారా దుబాయ్ కేంద్రంగా నడపబడుతున్న కొన్ని సోషల్ మీడియాల అకౌంట్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై అనేక ఆరోపణలు చేస్తున్నారన్నారు.జిల్లా కలెక్టర్ చట్టాన్ని సంరక్షిస్తే వారిపై నిందలు వేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వం హయంలో సుమారు వెయ్యి ఎకరాల పైన ప్రభుత్వ భూములు కబ్జాలు చేశారన్నారు. నేను పట్నంలో కబ్జా చేస్తా మీరు పల్లెలో కబ్జా చేయండి అన్నట్లుగా కేటీఆర్ తీరు ఉన్నదన్నారు. కబ్జా చేసిన భూభాగోతాలు వెలికి తీసి చట్టాన్ని కాపాడే విధంగా ప్రభుత్వమిచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే కంట్లో నాలసయ్యాడని భావించి వారు కబ్జా చేసిన భూములను ప్రభుత్వానికి వెళ్ళిపోతాయని భావిస్తూ కలెక్టర్ వ్యక్తిగత జీవితం పై నిందలు వేయడం జరుగుతుందన్నారు. ఇంతకంటే నీచమైన సంస్కృతి మరొకటి ఉంటుందా అన్నారు.మీరు టెలిఫోన్ ట్యాపింగ్ చెసి జడ్జిలు, సినిమా తారలు, భార్యాభర్తలు మాట్లాడుకున్న మాటలు విన్నారే ఇదైనా మీ సంస్కృతి అని ప్రశ్నించారు. అందుకే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టడం జరిగిందన్నారు. ప్రజలు ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ ఉన్నతాధికారులను ట్రోల్ చేయొద్దని మీ కార్యకర్తలకు చెప్పాల్సింది పోయి కేటీఆర్ ట్విట్టర్లో ట్వీట్ చేస్తున్నారు అని అన్నారు. స్వయానా జిల్లా కలెక్టర్ నా పైన ఎలాంటి కేసు లేదని ప్రకటించిన కేసులు ఉన్నాయన తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వ్యక్తిగత జీవితంపై తప్పుడు ఆరోపణలు చేసిన వారు వెంటనే క్షమాపణలు చెప్పాలనీ డిమాండ్ చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండి రాజకీయ నాయకుల ఫోటోలు, శిలాఫలకాలు ముసుగు వేస్తారన్న సంగతి కూడా తెలియదా అని ప్రశ్నించారు. మీ బొమ్మలతో ప్రభుత్వ స్థలంలో కట్టిన టీ స్టాల్ లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని చెప్పడం తప్ప అని అన్నారు. ఉపాధి పోగొట్టాలని ఆలోచన మాకు లేదన్నారు. చిరు వ్యాపారులకు మేము వ్యతిరేకం కాదన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ నేను లెక్కపెడుతున్న రాసి పెడుతున్న అసెంబ్లీలో కూర్చుని రాస్తున్న అనడం చూస్తుంటే ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. ఒకరేమో బ్లాక్ బుక్ అని, మరొకరు రెడ్ బుక్ అని కొత్తగా పింక్ బుక్ అంటున్నారు.మీ పదేండ్ల అవినీతి అక్రమ పాలనలో మా కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టిన మేం భయపడలేదన్నారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో రాజకీయ నాయకుల ఫోటోలు ఉండరాదని నియమనిబంధన చెప్పంటే కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ను టార్గెట్ చేస్తూ రోత పుట్టించే రాతలు రాస్తే భవిష్యత్తులో చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో కూడా అవినీతి జరిగిందన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో జరిగిన భూభాగోతాలు, డబల్ బెడ్ రూమ్ లలో అవినీతి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిని వదిలిపెట్టమన్నారు. ప్రభుత్వ అధికారులకు అండగా ఉంటుందన్నారు. భూ కబ్జా చేసిన వారు, డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవినీతి చేసిన వారు , రోడ్లు వేసి బిల్లు తీసుకొని మళ్ళీ రెండోసారి బిల్లు తీసుకున్న వారు స్వచ్ఛందంగా తిరిగి ప్రభుత్వ సొమ్మును ఇవ్వాలన్నారు . ఈ సమావేశంలో సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రకాష్, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, గోలి వెంకటరమణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన మీరిదొడ్డి వినయ్ లావణ్య వివాహ వేడుకల్లో మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం పాల్గొన్నారు . వధూవరుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవరెడ్డి ,పసుల వెంకట్, వినయ్, మల్లేశం, రజనీకాంత్, నర్సింహారెడ్డి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి ఆయాలు సమయపాలన పాటించాలి

సిడిపిఓ ఉమారాణి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అంగన్ వాడి ఆయాలు సమయపాలన పాటించి విధి నిర్వహణ చేయాలని సిడిపిఓ ఉమారాణి ఆదేశించారు. గురువారము గంభీరావుపేట మండలంలోని అంగన్ వాడి ఆయాలతో సమావేశం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల బాగోగులు తీసుకోవలసిన చర్యలపై వివరించారు. సమావేశంలో అంగన్వాడి సూపర్వైజర్ రేణుక గంభీరావుపేట లింగన్నపేట సెక్టార్ అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

# పట్టభద్రులను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

పట్టభద్రులను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. గురువారం నిర్వహించిన సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ పట్టభద్రులందరూ బిజెపి వైపు ఉన్నారని బిజెపికి పట్టం కడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ భృతి అందించలేదని అన్నారు. ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని అన్నారు. ఎన్నికల ముందు చాలా హామీలు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు అన్నారు.పట్టభద్రులు, ఉపాధ్యాయులకు ఏ కష్టం ఎదురైనా భారతీయ జనతా పార్టీ ఉంటుంది అన్నారు. ఉపాధ్యాయులందరూ మల్క కొమురయ్యకు ఓటు వేసి గెలిపించా లన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డిని గెలిపించుకో వాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు స్థానాలను కైవసం చేసుకుంటాం భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటున్నారు ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ , పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, రాజిరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు



## ఈనెల 23న గురుకుల ప్రవేశాలకు టీజీ సెట్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నర్మా ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 23న 5వ తరగతి నుండి 9వ తరగతి ప్రవేశాలకు టీజీ సెట్ ప్రవేశపరీక్ష జరగనున్నట్లు ప్రిన్సిపాల్ సృజన గురువారము ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు తమ హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు, బ్లాక్ లేదా బ్లూ పాయింట్ పెన్ తీసుకొని రావాలని సూచించారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం దళిత సంఘాల నేతల ప్రచారం

ఇల్లంతకుంట ,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం మండలంలోని దళిత సంఘాల నాయకులు గురువారం ప్రచారం చేశారు . ప్రభుత్వ జూనియర్ కళాశాల ,ఆదర్శ పాఠశాలతో పాటు ప్రయివేటు విద్యాసంస్థల్లో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్పోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు . ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల నుండి సానుకూల స్పందన లభించినట్టుగా తెలిపారు. అల్పోర్స్ నరేందర్ రెడ్డి సమాజాభివృద్ధికి బాసటగా నిలబడటం కోసం గెలిపించాలన్నారు .నిస్వార్థంగా , నిబద్ధతతో ఒక పటిష్టమైన ప్రణాళికతో ఉన్నతమైన , నాణ్యమైన విద్య అందిస్తూ ఎంతో మందిని తన విద్యా సంస్థల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించడానికి అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఉద్యోగ అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దడం కోసం నడుం బిగించారన్నారు . ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దండి రవీందర్ , బొలుమాల సదానందం, దామెర సత్యం , పులి సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్ పాల్గొన్నారు.

## పాల సేకరణ నిలుపుదలతో రైతుల ఆందోళన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



జిల్లాలోని అగ్రహారంలో ఉన్న పాలశీతలీకరణ యూనిట్ ను జిల్లా అధికారులు సీజ్ చేయడముతో మండల పాడి రైతులు గురువారం సాయంత్రం ఆందోళనకు గురి అయ్యారు . ఎంసియు యూనిట్ కు సరైన అనుమతులు లేవని సంబంధిత అధికారులు గురువారం సీజ్ చేసిన విషయం మాధ్యమాల ద్వారా తెలిదిండే . కానీ రోజు రెండు సార్లు రైతులు పాల సేకరణ చేసి గ్రామాల్లో నున్న కరీంనగర్ డైరీలో పాలను అమ్మడం జరుగుతుంది .ఒక్క సారి యూనిట్ మూసి వేశారన్న వార్త తెలుసుకున్న రైతులు ఆందోళనకు గురి అయ్యారు . వెంటనే పాల సేకరణ చేయాలని మండల పాడి రైతులు కోరుతున్నారు .

## పౌల్ట్రీ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

చందుర్తి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

పౌల్ట్రీ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని చందుర్తి మండల ఇన్చార్జి పశు వైద్యాధికారి శ్రీధర్ అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో పౌల్ట్రీ ఫామ్ లో వింత వ్యాధితో భారీగా కోళ్లు చనిపోగా గురువారం ఆయన కోళ్ల ఫారాలను సందర్శించారు. కోళ్ల మృత్యువాతపై శాంపిల్లు సేకరించి పరీక్షల కోసం ల్యాబ్ పంపేందుకు కోళ్ల కళేబరాలు లభించలేదన్నారు. లింగంపేట మల్యాల, చందుర్తి గ్రామాల్లోని పౌల్ట్రీ రైతులు కోళ్ల ఫారాల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, జాలీలకు మందు పిచికారి చేసిన అనంతరం కోడి పిల్లలను వేయాలని సూచించారు.

# కనుమరుగవుతున్న కుల వృత్తులు

**-గ్రామాలను వీడి పట్నంతోవ పట్టిన విశ్వకర్మలు**

**-ప్రభుత్వం విశ్వకర్మలను ఆదుకోవాలి**

గంగాధర.. ప్రభాత వార్త:

నూతన నాగరికత వలన మానవ సంబంధాలు తగ్గి మనిషి సంపాదన కోసం అధిక సమయం కేటాయించడం వలన ఆత్మీయతను కోల్పోతున్నారు. ఒకప్పుడు గ్రామాలలో కమ్మరి వడ్రంగి ఔసల వారి వద్దకు వెళ్లి ప్రజలు తమ వస్తువుల కోసం పనులు చేయించుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసేవారు.వారు తమ అవసరాల కోసం వెళ్ళిన అందరితో ఆప్యాయంగా మాట్లాడుకుంటూ మంచి చెడు విశ్లేషించు కుంటూ ఆనందంగా ఉండే.కానీ నేడు పల్లెల్లో అలాంటి దృశ్యాలు కనబడవు ఏ కుల వృత్తి వారైనా వారి కుల వృత్తులు కాకుండా మామా చెల్లి అక్క బావ అంటూ పిలుచుకుంటూ సొంత మనుషుల్లాగా ఉండేవారు.కాలంతో పాటు అందరు బాగుండాలి అందరం కలిసి గా ఉండాలని.పేద ధనిక తేడా లేకుండా అనే భావనతో శుభకార్యాలకు మంచికి చెడుకు వారిని పనులకు పిలిచేవారు. కమ్మరి వడ్రంగి వాకిట్లో నిత్యం వ్యవసాయ అవసరాల కోసం రైతులతో రైతులతో కిలకిలాడుతు ఉండేది.నాడు వారికి ఉన్న గౌరవం మర్యాద వేరు.నేడు పనులు లేక ఇప్పుడు దీన స్థితిలో రోదిస్తున్నారు.కమ్మరి కొలిమి కానరాగా ఉన్నవి.ఆసాములతో నిండుగా ఉండే వడ్రంగి వాకిట్లో నేడు కాంక్రీట్ రాళ్లతో కప్పబడి ఉన్నది.బాడీషాలు.ఊళ్ళు. రంపం.ఇప్పటి వారికే తెలియదు. రెడీమేడ్ వస్తువులు మార్కెట్లోకి రావడం వలన కాలంతో పోటీ పడలేక కనుమరుగవుతున్న కులవృత్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వం పై ఉంది.దృష్టి సారించి వారికి ఆర్థిక తోడ్పాటు అందించి ఆదుకోవాలని. రోజురోజుకు అంతరించిపోతున్న చేతివృత్తులను కాపాడాలని కోరుకుంటున్నాము. ఒకప్పుడు ఇల్లు కట్టుకోవాలి అన్న వడ్రంగి వారే ముందుండి కర్రతో పని చేసేవారు ప్రతి వస్తువు గట్టిగా దృడగంగా ఉండేది.మారుతున్న జీవన విధానంలో సిమెంట్ దర్వాజాలు కిటికీలు మార్కెట్లోకి రావడం వలన కుల వృత్తుల పని చేసేవారు.పనులు లేక చాలా దీనస్థితిలో ఉన్నారు.మనిషి పుట్టుక నుండి చావు వరకు ప్రతిదీ కులవృత్తులతో అభిన బావ సంబంధం ఏర్పరచుకొని ఉండేది.ఇప్పుడు ఉన్న టెక్నాలజీ అనుకూలంగా రెడీమేడ్ వస్తువులు మార్కెట్లోకి రావడం వల్ల గ్రామాలలో పనులు లేక ప పట్నంతోవ పట్టవలసి వస్తుంది.ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీపై రుణాలు ఇచ్చే విశ్వకర్మ లను ఆదుకోవాలని ఆవేదన చెందుతున్నారు



నేను వడ్రంగి పని చేసే వాన్ని ఇప్పుడు. ఊర్లో పని దొరకడం లేదు. గ్రామ పంచాయతీ వాటర్ ప్లాంట్ లో పని చేస్తు న్నాను.ప్రభుత్వం సహాయం అందించాలని కోరుకుంటున్నాను

**-రమేష్ చారి, ఉప్పర మల్యాల**



ఊర్లో పనులు లేక రెడీమేడ్ వస్తువులు మార్కెట్లోకి రావడం వలన చేతి వృత్తి పని లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నము.ప్రభుత్వం ఆదుకోవాలనికోరు కుం టున్నాను

**- పాములపర్తి రవీంద్ర చారి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షులు**



కర్ర పని చేసే వాడిని ఇప్పుడు ఊర్లో పని దొరకడం లేదు సిటీకి దినసరి కూలిగా పోవడం జరుగుతుంది ప్రభు త్వం మాకు సబ్సిడీపై రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరుకుం టున్నాను.

నాకు 60 సంవత్సరాల వయసు ఉన్న ప్రభుత్వం మాకు పెన్షన్స్ ఇచ్చి మాలాంటి వారిని ఆదుకోవాలని వేడుకుం టున్నాం.

**- కుంబోజి వెంకటస్వామి**

# మహాశివరాత్రి జాతరకు ముస్తాబవుతున్న రాజన్న ఆలయం

**- కోటి 75లక్షలతో ఏర్పాట్లు**

**- 4లక్షల మంది భక్తులు వస్తారని అంచనా**

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 25 నుంచి 27 వరకు జరిగే మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రాజన్న ఆలయం ముస్తాబవుతుంది. మెరుగైన సౌకర్యాలతో అత్యంత వైభవంగా జాతరను నిర్వహించేందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో ఆలయ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పార్కింగ్ ఏరియా, జాగారాలు చేసే ప్రాంతం, ధర్మగుండం, క్యూలైన్లు క్రమబద్ధీకరిస్తున్నారు. గతం కంటే ఈ సారి భక్తులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా పనులు జరుగుతున్నాయి. పట్టణం చుట్టూ ఉన్న ఆహ్వాన ద్వారాలకు రంగులు అద్దుతున్నారు. ఈ సారి సమ్మక్క సారక్క జాతర లేనందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లను చేస్తున్నారు.

**4లక్షల మంది భక్తులు వస్తారని అంచనా...**

మహాశివరాత్రి జాతరకు ఈ సారి నాలుగు లక్షల మంది భక్తులు వస్తారని ఆలయ అధికారులు అంచనాలు వేశారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించే విధంగా పనులు జరుగుతున్నాయి. లడ్డూ ప్రసాదాలు గతం కంటే ఎక్కువగా తయారు చేసేందుకు లడ్డూ ప్రసాద విభాగం అధికారులకు ఈవో ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు ఆలయానికి వచ్చేందుకు వీలుగా సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. పార్కింగ్ ప్రదేశంలో జాగారాలు చేసే భక్తుల కోసం చలువ పందిళ్లు వేస్తున్నారు. జాతరకు మూడు రోజుల ముందే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు యంత్రాంగం కసరత్తు చేస్తుంది.

**కోటి 75లక్షలతో ఏర్పాట్లు...**

ఈసారి మహాశివరాత్రి జాతరకు ప్రభుత్వం కోటి 75లక్షలతో ఏర్పాట్లను చేస్తున్నారు. వసతులు నచ్చి భక్తులు మెచ్చేలా అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తూ ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులను జాతరకు నడుపుతున్నారు. వసతి గదులు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శానిటేషన్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తూ స్వాగత తోరణాలను సిద్ధం చేశారు. వేసవి కాలం దృష్ట్యా కూలర్లను ఏర్పరుచుతున్నారు. మొబైల్ టాయిలెట్లను అందుబాటులో ఉంచారు. జాతరకు వచ్చే అన్ని దారులలో గుంతలు లేకుండా మట్టితో చదును చేస్తున్నారు. ఈ నెల 23 లోగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

# పకడ్బందీగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త:

పకడ్బందీగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లలకు సేవలు అందించాలని, ప్రతి సూపర్వైజర్ తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్‌గా మానిటర్ చేస్తూ అవసరమైన పౌష్టికాహారం సెంటర్‌కు అందుతుందా, గర్భిణీ మహిళలకు, బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా జరుగుతుందా వివరాలు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో రామగుండం పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలకు పౌష్టికాహార సరుకులను రెగ్యులర్‌గా పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. న్యూట్రిషన్‌కు సంబంధించి వాస్తవిక పరిస్థితులు నమోదు చేయాలని, ఎంత ఎక్కువ మంది గుర్తిస్తే అంత మంచిదని, పోషక లోపంతో బాధపడే పిల్లలకు బాల అమృత్ ప్లేస్‌లో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతినెల పిల్లల బరువు చెక్ చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లలకు అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ సూచించారు. మానసిక వైకల్యం గల పిల్లలను ముందుగానే గుర్తించి వారిని మనో చైతన్య పాఠశాలలో జాయిన్ చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో క్రోనిక్ వ్యాధులు గుర్తించిన 14 మందికి జిల్లా వైద్యా శాఖ ద్వారా అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సిడిపిఓ అలేఖ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థపై పూర్తి అవగాహన

**-లక్షలాది నిరుద్యోగులకు**

**ఉద్యోగ అర్హత కల్పించిన ఘనత నరేందర్ రెడ్డిది**

**-నరేందర్ రెడ్డి గెలుపుకోసం శాయశక్తుల కృషి చేయాలి**

**-కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఉత్తర తెలంగాణాలో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అర్హత కల్పించిన ఘనత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిదని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.పట్టభద్రులు అంటే మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతకు ప్రాతినిధ్యం వహించేది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అంటూ ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు తదితరులుతో జీవన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలు, శాసనమండలి ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు వేరువేరుగా ఉంటుందనీ,ఎవరికైతే 50 శాతం ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే గెలిచినట్టు ప్రకటిస్తారనీ తెలిపారు.దేశ చరిత్రలో శాసనమండలి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు లెక్కింపుతో గెలిచిన వ్యక్తి నేను మాత్రమేనని జీవన్ రెడ్డి చెప్పారు.పాపులారిటీ నరేందర్ రెడ్డితో సాధ్యమవుతుంది అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు.మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉంటాడనీ చెబుతూ గతంలో విద్య కోసం గుంటూరు,నెల్లూరు వైపు వెళ్లే వారనీ,బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సైతం గుంటూరు వెళ్లి చదివారనీ జీవన్ రెడ్డి గుర్తు చేశారు. అలాంటి సమయంలో నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందిస్తున్నాడనీ పేర్కొన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న మొత్తం ఓటర్లలో 2/3 వంతు ఓట్లు నరేందర్ రెడ్డికి తప్పకుండా వస్థాయని ఆశభావం వ్యక్తం చేశారు.మన ప్రత్యర్థి బిజెపి పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు, మతతత్వ విధానాలు ఉండవచ్చు కానీ అభ్యర్థికి ఎటువంటి సిద్ధాంతాలు లేవనీ జీవన్ రెడ్డి ఆరోపించారు.

బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థి ఓ వ్యాపారవేత్త, ఒక రియల్ ఎస్టేట్ చేస్తాడని,విద్యావంతుడు కాదనీ విద్యావంతులను తీర్చిదిద్దలేదనీ బీజేపీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ లౌకిక వాదానికి,సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే సెక్యులర్ పార్టీ అనీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

మన పార్టీ అభ్యర్థికి బిజెపి పార్టీ అభ్యర్థికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు.మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఎమ్మెల్సీగా గెలుపు కోసం శాయశక్తుల కృషి చేయాలనీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు.

సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు విజయలక్ష్మి, దేశాయ్, కొత్త మోహన్, మన్సుర్ అలీ,జగదీశ్వర్, జున్ను రాజేందర్, రెపల్లె హరికృష్ణ ముఖేష్ ఖన్నా,పుప్పాల అశోక్, బీరం రాజేష్, పరిక్షిత్ రెడ్డి, స్వామిరెడ్డి, గాజుల రాజేందర్, రఘువిర్ గౌడ్, పిప్పరి అనిత, చిట్ల లత, రజిత,జయశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టంకట్టాలి....

### మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కులమతాల పేరిట ఓట్ల రాజకీయాలు తగదు . పార్టీ సమావేశంలో కార్యకర్తలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దిశానిర్దేశం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపును ఖాయం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్.ఎం.డీ కాలనీలో గురువారం తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, దీని ఫలితాల ప్రభావం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని ఆయన కోరారు. పట్టభద్రులను పోలింగ్ బూత్ వరకు తీసుకు రావల్సిన బాధ్యత పార్టీ క్యాడర్ పై ఉందన్నారు. కులమతాల పేరిట ఓట్ల రాజకీయాలు తగదు... కుల మతాల పేరుతో ప్రతిపక్ష పార్టీలు ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. మతాల పేరిట ఓట్లు అడగడం కాంగ్రెస్ పార్టీ విధానం కాదని ఆయన స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో అభివృద్దే మంత్రంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగానే మహిళలకు ఉచిత బస్సు, రైతు అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపట్టిందని, దీంతో అన్నివర్గాల ప్రజలు లబ్ధిపొందారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దరఖాస్తుదారులందరికీ ఆర్థిక సహాయాలు అందిస్తున్నామని, అంతేకాకుండా కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్, ఎల్వోసీల పేరిట పేదలకు చేయూతనందిస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. ప్రభుత్వం చేసిన పనులు, చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల గురించి విస్తృత ప్రచారం చేయాలని ఎమ్మెల్యే కోరారు. సాంకేతిక కారణాల వల్ల కొద్ది మందికి మాత్రమే రుణ మాఫీ డబ్బులు ఖాతాల్లో జమ కాలేదని, ఆ కొందరే ఇప్పుడు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో ప్రజలకు, పట్టభద్రులకు వివరించి చెప్పాలన్నారు.



# బండి సంజయ్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకో

### సునీల్ రావు వెంట ఒక్క నికార్సైన బిజెపి నాయకుడైన ఉన్నాడా

### పరిపక్వత, నీతిలేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావు

### సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హితవు పలికారు. బిజేపీ అంతర్గత మిత్రుడు కేసిఆర్ నిర్వాకం వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలయ్యింది అని అన్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో అన్నివర్గాలను ఆదుకుంటూ ప్రజా పాలన అందిస్తే చూస్తూ ఓర్వలేక బండి సంజయ్ అవాకులు చెవాకులు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఈ సందర్భంగా గురువారం కరీంనగర్ సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు...బండి సంజయ్ కు మద్దతుగా సుడా చైర్మన్ ను విమర్శించిన మాజీ మేయర్ సునీల్ రావు వాఖ్యలను తీవ్రంగా ఆయన ఖండించారు. నరేంద్ర మోడీ గుజరాత్ లో నాడు ఎమ్మెల్యేగా కాకముందే ముఖ్యమంత్రి అయ్యారని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా బండి సంజయ్ ఓడిపోలేదా అని, అంతమాత్రాన వారిద్దరికీ కూడా రాజకీయ పరిపక్వత లేనట్లేనా మాజీ మేయర్ సునీల్ రావు అర్థం చేసుకున్నట్లు ఉందన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ పై బిజెపియేతర పక్షాలు విమర్శలు చేస్తే కౌంటర్ ఇచ్చేందుకు నిన్న గాక మొన్న పార్టీలో చేరిన మాజీ మేయర్ సునీల్ రావే దిక్కవడం చూస్తుంటే, బిజెపి పార్టీలో గత కొన్నాళ్ల నుంచి నాయకులుగా కార్యకర్తలుగా కొనసాగుతున్న వాళ్ళ నుంచి కనీస స్పందన లేకపోవడం, బండి సంజయ్ బిజెపిలో బలహీన పడ్డట్లు కనిపిస్తోందన్నారు. క్రమశిక్షణ, పరిపక్వత లేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావని ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మేయర్ పదవి ఇప్పించాలని వినోద్ కుమార్ ను కరీంనగర్ అభివృద్ధి ప్రదాత స్మార్ట్ సిటీ ప్రధాత అని కొనియాడిన సునీల్ రావు , బిజెపిలో చేరగానే బండి సంజయ్ ని అదే నోరుతో కరీంనగర్ అభివృద్ధి ప్రదాతగా పొగ్డుడం రాజకీయ వ్యభిచారానికి నిదర్శనమని అభివర్ణించారు. ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చే సునీల్ రావు ను చూసి ఊసరవెల్లి సిగ్గు పడుతుందన్నారు.బిజెపిలోకి గతంలో వెళ్లిన నాయకులు ఎక్కడున్నారో నీకు కూడా అదే గతి పడుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని చూసిన సునీల్ రావు ను కాంగ్రెస్ పార్టీ తిరస్కరిస్తేనే బిజేపీలో చేరాడని మురికి నీటిని కలుపుకోవడానికి పార్టీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. రాజకీయ స్వార్థం కోసం కండువాలు మార్చే సునీల్ రావు గత 35 సంవత్సరాల నా రాజకీయ జీవిత చరిత్ర తెరిచిన పుస్తకం అని కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల కండువా భుజాన వేసుకున్న నేను ఎన్ని ఒడుదొడుకులు ఎదుర్కొన్నా గానీ పార్టీని వీడకుండా నిబద్ధతతో పని చేశానని తెలిపారు. కన్నతల్లిలాంటి పార్టీని నమ్ముకున్నాను తప్ప నీలాగ పార్టీ అధికారం కోల్పోగానే ఎత్తేసి పోలేదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించిన నన్ను విమర్శిస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లేనని సునీల్ రావు గుర్తెరగాలన్నారు. నికార్సైన కాంగ్రెస్ వాదిగా నిబద్ధత కలిగిన పార్టీ సైనికుడిగా నా రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ లోనే కొనసాగిందని, కొనసాగుతుందన్నారు. సునీల్ రావు మాదిరిగా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకుడిని కాదు కాబట్టే నేడు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నాకు సుడా చైర్మన్ పదవిని ఇచ్చిందని తెలిపారు. ఇంకోసారి నిబద్ధత కలిగిన నాపై చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకోనేది లేదు,కాంగ్రెస్ పార్టీ సైనికులు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశం లో ఎండీ తాజ్,శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్,మామిడి సత్యనారాయణ రెడ్డి,బొబ్బిలి విక్టర్,జీడీ రమేష్, అస్తపురం రమేష్,మ్యాకల నర్సయ్య,జువాక సుదర్శన్, కాంపెల్లి కీర్తి కుమార్,సిరాజుద్దీన్, ఖమ్రుద్దీన్,ఖలీల్,షైన్నా , భారీ,బషీర్,అమెర్, మాసూమ్ ఖాన్ పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త ఫిబ్రవరి20:*

ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురికావద్దని ఎల్ఎండీ ఎస్ఐ వివేక్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో గురువారం సాయంత్రం సైబర్ నేరాలు, డ్రగ్స్ తదితర అంశాలపై ఇంజినీరింగ్, డిప్లొమా విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువకులు క్రమశిక్షణతో ఉండాలని భవిష్యత్తు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని సహకారం దిశగా వెళ్లాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని, బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఒక ప్రణాళికమైన జీవితాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




కరీంనగర్ వార్త

# క్రికెట్ క్రీడాకారులకు జెర్సీ టిషర్ట్ లు పంపిణీ...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి లో జరుగుతున్న లీగ్ మ్యాచ్ క్రికెట్



క్రీడాకారుల జట్టుకు జెర్సీ టిషర్ట్ లు పంపిణీ చేసిన తనుశ్రీ ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎలుక సంతోష్... కార్యక్రమంలో ఎలుక దేవయ్య , ఎలుక రాజు, ఎలుక అంజనేయులు ,ఎలుక ఓంకార్, జెల్ల అజయ్, మామిడి అనిల్ నెరేళ్ల స్వామి దాసరి మల్లేశం మధు, స్వామి, తిరుపతి రఘుపతి, క్రీడాకారులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి...

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూరు గ్రామానికి చెందిన రామంచ మనీ వర్ధన్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వైకుంఠం, జేరిపోతుల సునీల్, రఘు,



వెంట రాజు, తదితరులు ఉన్నారు.

# స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్

*కరీంనగర్,ప్రభాతవార్త:*

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల బ్యాలెట్ బాక్సులను వేరువేరుగా ఏర్పాటు, విభజన స్పష్టంగా ఉండాలన్నారు.పోలీస్ బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లపై పోలీసు, రెవెన్యూ అధికారులతో చర్చించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని వైపులా సీసీ కెమెరాలు అమర్చాలని అన్నారు. ఫైరింజన్ 24గంటలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు పంపే ప్రతి బాలెట్ బాక్స్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి లాక్ సిస్టం సరిచూసుకోవాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల సిబ్బంది సమన్వయముతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా.. నరేందర్ రెడ్డి గెలిపించండి..

### ఎమ్మెల్యే రేవూరి, ప్రణవ్‌ల పిలుపు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా విద్యావేత్త, నిరుద్యోగ యువతి, యువకులు కష్ట సుఖాలు తెలిసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం పోటీకి నిలపడం జరిగింది. పట్టభద్రుల పక్షాన నరేందర్ రెడ్డి రేపు ప్రశ్నించే గొంతుకగా, మీకు అండగా నిలుస్తాడని వరంగల్ జిల్లా పర్కాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి పట్టభద్రులకు పిలుపునిచ్చారు. గురువారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట మండల కేంద్రాలలో ప్రకాష్ రెడ్డితో, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పట్టభద్రులను ప్రత్యేకంగా కలిసి

విజ్ఞప్తి చేసారు. ఇల్లంకుంట, జమ్మికుంట మండల కో ఆర్డినేటర్ల సమీక్ష



సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజాపాలన కొనసాగిస్తున్నదని, రాష్ట్రంలో ఎన్నికలు ఎవైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తున్నారని ప్రకాష్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలు వారి సాధక, బాధకాలను గుర్తెరిగిన అభ్యర్థి ఆల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డికి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాలలో పట్టభద్రుల అభ్యర్థులు బ్రహ్మరథం పడుతున్నారని, ఆయన గెలుపు నల్లేరుపై నడకేనని ప్రకాష్ రెడ్డి జోస్యం చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ నాలుగు జిల్లాల పరిధిలోని 42 నియోజకవర్గాల పరిధిలో నరేందర్ రెడ్డికి పట్టభద్రులు

ఎమ్మెల్సీగా పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జీరో స్థాయి నుండి అంచలంచెలుగా, విద్యారంగ వ్యవస్థలో ఒక్కొక్క మెట్టు ఎదిగిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వేలాది మంది యువతి, యువకులకు తన విద్యాసంస్థల ద్వారా ఇప్పటికే ఉపాధి కల్పిస్తున్నాడని, రేపు ఎమ్మెల్సీగా ఎన్నికైన అనంతరం శాసనమండలిలో పట్టభద్రుల పక్షాన ప్రశ్నించే గొంతుకై, మీ సమస్యల సాధనకు కృషి చేస్తాడని ఒడితల ప్రణవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ప్రతి ఒక్క ఓటర్‌ను నేరుగా ఇంటిఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలవాలని కాంగ్రెస్ నేత ప్రణవ్ విజ్ఞప్తి చేసారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని, రేపు

శాసనమండలిలో నరేందర్ రెడ్డి నిరుద్యోగ పట్టభద్రుల పక్షాన కొట్లాడుతాడని ప్రణవ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీని యర్ నాయకులు గూడెపు సారంగపాణి, పెద్ది కుమార్, మొలుగూరి సద య్య, జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ వెంకట్..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు అయిత రాధకృష్ణ తల్లి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఒక ప్రముఖ పత్రికలో సీనియర్ పాత్రికేయునిగా పనిచేస్తున్న రాధకృష్ణ తల్లి మృతి తనను ఎంతగానో కలిచివేసిందని, ఆ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లప్పుడు అండగా ఉంటాడని వెంకట్ అన్నారు. మాతృమూర్తి మరణం వారికి తీరని లోటన్నారు. అనంతరం మృతి చెందిన రాజ్యలక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పించారు. వెంకట్ వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, మాజీ మార్కెట్ డైరెక్టర్ యండి సలీం, యగ్గని శ్రీనివాస్, రాకేష్, ఉమ్మడి సందీప్, చిన్నాల శ్రీకాంత్, సలీం పాల్గొన్నారు.



## ప్రసన్న హరికృష్ణకు అవకాశం ఇవ్వండి..

### మీకు ఎల్లప్పుడు తోడుగా ఉంటాడు..

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో..

### డివిజన్ ఇంచార్జి రమేష్..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అవకాశం ఇవ్వండి మీకు ఎల్లప్పుడు తోడుగా ఉంటాడని, రూపాయికే ఆన్‌లైన్ కోచింగ్ వంటి సేవా కార్యక్రమాలు చేపడుతామని డివిజన్ ఇంచార్జి గొడిశాల రమేష్ ప్రచారంలో పట్టభద్రులను ఆకర్షిస్తున్నారు. గురువారం జమ్మికుంటలో



డివిజన్ ఇంచార్జి గొడిశాల రమేష్ వాకర్స్, జిమ్ ప్రాంతంతో పాటు పలువొట్ల ప్రసన్న ప్రసన్న హరికృష్ణకు మీ మద్దతు ఇవ్వండి, మీకు ఎల్లప్పుడు అండగా మీ వాకిట్లో ఉంటాడని, ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో ముందుగానే ప్రణాళికబద్ధంగా రూపొందించిన కరపత్రాన్ని పట్టభద్రులకు, ఉద్యోగ ఓటర్లకు పంచుతూ ప్రసన్న హరికృష్ణకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 19ఏళ్లగా ఉద్యోగం చేస్తూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవికి రాజీనామా చేసి, ప్రజాసేవకు అంకితమై, రూపాయికే ఆన్‌లైన్ కోచింగ్ ఇస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు అండగా నిలిచాడన్నారు. కొందరు విద్యను వ్యాపారంగా భావించే వారికి బుద్ధి చెప్పాలంటే నీతి నిజాయితీతో, ప్రజాసేవ చేసేందుకు ఎమ్మెల్సీగా ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు మద్దతు అందించాలన్నారు. వారి ప్రచారానికి పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగుల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిడిదొడ్డి విజయ్, అంతడుపుల శ్రీనివాస్, మిడిదొడ్డి రమేష్, మాచర్ల శ్రీనివాస్, ప్రశాంత్, ప్రవీణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి కుమార్తె సుచిత్ర రెడ్డి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం తీవ్రతరం అవుతోంది. బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి కుమార్తె సుచిత్ర రెడ్డి కమలాపూర్ మండలంలో ప్రచారం చేశారు. ఆమెతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఎన్నికలలో అంజిరెడ్డికి మద్దతు ఇవ్వమని ఓటర్లను కోరారు. కమలాపూర్ మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి అంజిరెడ్డి కి మద్దతుగా ఆయన కుమార్తె సుచిత్ర రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన సుచిత్ర రెడ్డి, పట్టభద్రుల ఓటర్లను కలిసి బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా భీంపెల్లి గ్రామానికి చెందిన పట్టభద్రుల ఓటరైన ఎలిగం రాజు కూతురు భార్గవి ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సుచిత్ర రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ తెలంగాణలో పట్టభద్రుల అభివృద్ధికి, విద్యావేత్తల హితాన్ని కాపాడేందుకు అంజిరెడ్డి విజయాన్ని సాధించాలన్నది మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, తుమ్మ శోభన్ బాబు, ఏలిమి మహాజన్, భూపతి ప్రవీణ్, బండి కోటేశ్వర్, చలిక శీను, మోకిడి ప్రసాద్, పుస్కూరి రాంబాబు, చేరాల రాంబాబు, చనుమల్ల సంజయ్ కుమార్, రావుల ఆకాష్, కడారి గణేష్, బుర్ర కుమారస్వామి, చిట్టి సుందరయ్య, పిట్టల సతీష్, గుర్రం సురేష్, రంజిత్, తోట రాం ప్రసాద్, విక్రమ్, కట్కూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో కాంస్య పతకం సాధించిన కమలాపూర్ విద్యార్థి విగ్నేష్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

11వ తెలంగాణ స్టేట్ యూత్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో జరిగిన లాంగ్ జంప్ ఈవెంట్ లో కమలాపూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ కు చెందిన విగ్నేష్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.



తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించింది. బి - 16 వయసులో పోటీ పడిన విగ్నేష్ 4.12 మీటర్ల జంప్‌ను సాధించి మూడవ స్థానాన్ని కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. ఛాంపియన్‌షిప్‌లో 400 మీటర్లు, త్రో లు, జంప్‌లు అన్ని వయసుల సమూహాలు, ట్రయాథ్లాన్ ఎ, బి, సి బాలురు, బాలికల కోసం జరిగాయి. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించింది. ప్రధానోపాధ్యాయుడు ఎస్వీ రంగనాథ్, ఫిజికల్ డైరెక్టర్ వనజ, పాఠశాల ఉపాధ్యాయులు విగ్నేష్ కాంస్య పతకం సాధించినందుకు అభినందించారు.

## ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించండి

### -- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని, దానికి కో ఆర్డినేటర్ లు సమిష్టిగా పని చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం గూడూరు లో నిర్వహించిన కో ఆర్డినేటర్ రివ్యూ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఓటరును కలవాలని, పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభించిన విధానాలు ఓటర్లోకి తీసుకెల్లాలని కోరారు. స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డిని గెలిపిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రచారం చేసే సమయంలో వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిపై ఒత్తిడి పెంచేందుకు ఎఐటియుసి పోరాటాలు

**-ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియాలో అమలు చేస్తున్న హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించడం లేదని, దీని అమలు కోసం సింగరేణిపై ఒత్తిడి పెంచేందుకు ఎఐటియుసి పోరాటాలు చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. అదేవిధంగా సివిక్, ఇతర విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు కోసం ప్రవేశ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జీవో 22 కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఎఐటియుసి కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. సింగరేణిలో దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పర్మనెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్నారని, వారికి చట్ట ప్రకారం చెల్లించాల్సిన వేతనాలు సింగరేణి యాజమాన్యం చెల్లించడం లేదని, దీంతో వారు శ్రమ దోపిడికి గురవుతున్నారని వారు ఆరోపించారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, జీవో 22 కోసం ఎఐటియుసి పోరాటం చేస్తుందని, కాంట్రాక్టు కార్మికులు ఎఐటియుసి ఇచ్చే పోరాట కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సింగరేణిలో విపరీతంగా రాజకీయ జోక్యం పెరగడంతో సంస్థ అవినీతి మయమైందని వారు ఆరోపించారు. సింగరేణిలో రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం 'సేవ్ సింగరేణి' పేరుతో ఉద్యమం చేపట్టి కార్మికులను చైతన్య పరుస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం, ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, నాయకులు కన్నం లక్ష్మి నారాయణ, సిర్ర మల్లికార్జున్, పడాల కనకరాజు, సిరిసిల్ల మల్లేష్, వీరగోని మల్లయ్య, ఉప్పులేటి తిరుపతి, సూర్య, వినయ్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకోం

**-లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



తమ సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తే ఊరుకోమని లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, టిప్పర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బడికిల రాజశేఖర్ హెచ్చరించారు. గోదావరిఖని గంగానగర్‌లోని రామగుండం ఏరియా క్లెన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో రామగుండంలో ఉపాధి లేక లారీ ఓనర్స్ కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ప్రస్తుతం రామగుండం ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ గెలిచాక లారీ ఓనర్స్ కుటుంబాలు మెరుగుపడ్డాయని, ఎక్కడ ఎలాంటి అక్రమ వసూళ్లకు తావు లేకుండా రవాణా జరుగుతుందన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమలు తమ లారీలను రవాణా కోసం వినియోగిస్తున్నాయని, ఇందుకు ఎమ్మెల్యే ఎంతగానో సహకరించారని అన్నారు. ఎమ్మెల్యేపై మరోసారి విమర్శలు సహించేదే లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు మామిడాల చంద్రయ్య, ఇసంపల్లి రవి, అమ్ము సత్తయ్య, కరీం, సతీష్, సుభానీ, తానేని రమేష్, పారుపల్లి తిరుపతి, యారా అనిల్ కుమార్, మేకల రాజేందర్, మగాడి సాగర్, సిరాజ్ తదితరులున్నారు.

# ప్రమాద రహితంగా పని చేయడంలో వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్‌ల పాత్ర కీలకం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో రక్షణతో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ జాగ్రత్తగా, ప్రమాద రహితంగా పని చేయడంలో వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్‌ల పాత్ర కీలకమైందని సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డిఎంఎస్ మెకానికల్ సుధీర్ జీ ఘెబెసారే అన్నారు. సింగరేణి ఇల్లందు క్లబ్‌లో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన గనులలో పని చేసే వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్స్‌కు భద్రతా అవగాహనపై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డిఎంఎస్ మెకానికల్ సుధీర్ జీ ఘెబెసారే, సికింద్రబాద్, హైదరాబాద్ డిడిఎంఎస్ మైనింగ్ బానోతు వెంకన్న, సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి.సూర్య నారాయణ, సికింద్రబాద్, హైదరాబాద్ డిఎంఎస్ ఎలక్ట్రికల్ విశ్వనాథ్ బిరేరా, ఎఐటియుసి జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, అధికారుల సంఘం కార్యదర్శి పెద్ది నర్సింహులు హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదట గనులలో వివిధ కారణాలతో మరణించిన వారి ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా డిఎంఎస్ మెకానికల్ సుధీర్ జీ ఘెబెసారే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేస్తూ ఈ వర్క్ షాప్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, వివిధ ఏరియాలకు



చెందిన జిఎంలు, అన్ని ఏరియాల రక్షణ అధికారులు, ఇంజనీర్స్, అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్స్, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్లు, మైనింగ్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్‌కు సంబంధించిన వారు పాల్గొన్నారు.

# పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త:

పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డిని గెలిపించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై బిఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ముందుగా పట్టభద్రులైన ఉద్యోగులను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ప్రధాని వాజ్‌పేయి ఆధ్వర్యంలో కాయిలపడ్డ సింగరేణి పరిశ్రమకు 750 కోట్ల మారిటోరియం విధించి సింగరేణి సంస్థను కాపాడడం జరిగిందని అన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్లుగా అనేక రకమైన సహాయ సహకారాలు సింగరేణికి అందించి అభివృద్ధిలోకి తీసుకురావడమే కాకుండా కార్మికులందరికీ అత్యధిక డివిడెంట్ అందేలా చేస్తుందని అన్నారు. తెలంగాణ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఇక్కడ ఎన్టీపీసీ ఎక్స్‌టెన్షన్ ప్లాంట్, ఎఫ్‌సిఐ పునరుద్ధరణ, సింగరేణి సంస్థకు కావాల్సిన పర్యావరణ అనుమతులను వెంట వెంటనే మంజూరు చేస్తూ కొత్త ప్రాజెక్టుల ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వం ఎనలేని సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి, బిఎంఎస్ నాయకులు సోమారపు లావణ్య, అరుణ్ కుమార్, సతీష్ యాదవ్, సారంగపాణి, కర్రావుల మహేష్, కోటయ్య, దొంతుల కుమారస్వామి, పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మినర్సయ్య, నవీన్ గౌడ్ తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త



# తెలంగాణ జూడో సంఘంలో జిల్లా వాసులకు చోటు

**-అభినందించిన పలు క్రీడా సంఘాలు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం కార్యవర్గంలో జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. కరీంనగర్‌లోని హోటల్ మైత్రిలో బుధవారం తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఉపాధ్యాక్షులుగా జిల్లా జూడో సంఘం అధ్యక్షులు మాటేటీ సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పరమేశ్వర్ ప్రకటించారు. గత నాలుగేళ్ళుగా జిల్లాలో జూడో క్రీడను విస్తృత పరచడమే కాకుండా 2023 సంవత్సరంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ వేదికగా జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సౌజన్యంతో అట్టహాసంగా 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ జూడో చాంపియన్‌షిప్ పోటీలను ఘనంగా నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్, మహేందర్‌లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జూడో సంఘం బాద్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా వేదికగా మెగా జూడో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ ఎన్నిక పట్ల పలువురు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎంపిడిఓల సంఘం జిల్లా అధ్యక్షునిగా దివ్యదర్శన్‌రావు

సుల్తానాబాద్ ప్రభాతవా ర్త:



పెద్దపల్లి జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం పెద్దపెల్లి జిల్లా శాఖ ఎన్నికలు గురువారం జిల్లా పరిషత్ కార్యాలయం లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యాల నిర్వహణ అధికారి నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షునిగా సుల్తానాబాద్ ఎంపీడీవో ఎన్. దివ్య దర్శన్ రావు, ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ , కోశాధి కారిగా ముత్తారం ఎంపీడీ సురేష్, ఉపాధ్యక్షులుగా రామగిరి ఎంపీడీవో శైలజ, ప్రచార కార్యదర్శిగా ఓదెల ఎంపీడీవో తిరుపతి, అసోసియేట్ సెక్ర టరీగా పాలకుర్తి ఎంపీడీవో రామ్మోహనాచారి , ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు, ధర్మారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలి

**రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ అధికారిని అరుణశ్రీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ రుసుు వెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అపరాధ రుసుం తో సహా ట్రేడ్ లైసెన్స్ రుసుు మొత్తం మార్చి లోపు చెల్లించనట్లయితే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం సదరు వ్యాపారులపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . అలాగే 202526 ఆర్థిక సంవత్సరానికి సంబందించి లైసెన్స్ ఫీ కూడా మార్చి 31 లోపు చెల్లించనట్లయితే ఏప్రిల్ 1, నుండి 25 శాతం పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. నగదు చెల్లింపులు లేకుండా ఆన్ లైన్ విధానం లోనే ట్రేడ్ లైసెన్స్ రుసుం చెల్లించాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ కు సంబందించి వచ్చే ఫేక్ కాల్స్ కు స్పందించి మోసపోవద్దని హెచ్చరించారు . ట్రేడ్ లైసెన్స్ కు సంబందించి పూర్తి వివరాలు కావలసిన వారు నగర పాలక సంస్థ కార్యాలయంలోని పారిశుద్ధ్య విభాగాలలో సంబంధిత అధికారిని స్వయంగా లేదా ఫోన్ నెం . 9966626680 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

# రసవత్తరంగా ఎమ్మెల్సీ పోరు

విద్యావేత్తల మధ్య ప్రధాన పోటీ
పట్టభద్రుల నిర్ణయమే కీలకం
కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పార్టీ బలం
యాదగిరి శేఖర్ రావుకు ట్రస్మ బలం
బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి యువత సపోర్ట్
భారీగా పెరిగిన పట్టభద్రుల ఓట్లు
హోరా హోరి ప్రచారాలు






చొప్పదండి ప్రభాతవార్త,
కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ పోరు రసవత్తరంగా మారుతుంది పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్ది ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేసుకుంటున్నారు కాంగ్రెస్ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి బరిలో ఉండగా బిజెపి అభ్యర్థిగా అంజిరెడ్డి బరిలో ఉన్నారు తస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు వీరిద్దరూ విద్యాసంస్థల అధినేతలు కావడంతో వీరిద్దరి మధ్య ప్రధాన పోటీ ఉంటుందని ఊహాగానాలు వెలువడుతున్నాయి నరేందర్ రెడ్డి కి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు తల్లిదండ్రులు మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నారు స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్రావును బలపరుస్తూ ఇప్పటికే ట్రస్మా అన్ని ఉమ్మడి జిల్లాలలో మండల శాఖలు ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నాయి కానీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తల్లిదండ్రులకు అందుబాటులో ఉండడు అనే ఆరోపణలు తల్లిదండ్రుల నుండి వినిపిస్తున్నాయి కాంగ్రెస్ శాసనసభ్యులు పార్టీ నాయకులు ప్రచారాన్ని నిర్వహిస్తూ తల్లిదండ్రులకు ఒప్పించే ప్రయత్నంలో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి మాత్రం పార్టీ బలంతో పాటు కొందరు యువత మద్దతు ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ బరిలో దిగారు ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థుల ప్రభావం కొంత మేరకు ఉంటుందని విశ్వసిస్తున్నారు అభ్యర్థులందరూ తమకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో రెండో ప్రాధాన్యత మూడో ప్రాధాన్యత ఓట్లను కూడా వేసే అవకాశాలు ఉండడంతో పట్టభద్రులు అవకాశాలను కూడా వినియోగించు కోవాలను కుంటున్నారు ఈ నేపథ్యంలో రెండవ ప్రాధాన్యత మూడో ప్రాధాన్యత ఓట్లు కూడా కీలకం అయ్యే అవకాశం లేకపోలేదు ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల ముందే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తమ సిబ్బందితో పట్టభద్రుల ఓట్లను ఆన్లైన్లో నమోదు చేశారు అదే కోవాలో స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తన ఉమ్మడి జిల్లాలలో ఉన్న బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాలతో పట్టభద్రుల ఓట్లను నమోదు చేశారు వీరిద్దరికీ కొంత ఓటు బ్యాంకు ముందుగానే ఉంది వీరిద్దరూ విద్యా సంస్థలకు చెందిన అభ్యర్థులే కావడంతో ఉపాధ్యాయులు గాని యాజమాన్యాలు గాని మొదటి రెండవ ప్రాధాన్యత ఓట్లను వినియోగించుకునే అవకాశం కూడా ఉంటుందని విశ్వాసనీయ సమాచారం ఈ నేపథ్యంలో మొదటి ప్రాధాన్యత కన్నా రెండో ప్రాధాన్యతనే అవకాశం ఉండే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న కూడా రెండో ప్రాధాన్యత ఓట్లతోనే ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం తెలిసిన విషయమే పట్టబద్రులు విజ్ఞాన వంతులుగా ఎలాంటి నిర్ణయాన్ని తీసు కుంటారో మనం వేచి చూడాల్సిందే ఈనెల 27న పోలింగ్ మార్చి మూడున ఓట్ల లెక్కింపు ఉండడంతో అభ్యర్థుల భవితవ్యం తేలని ఉన్నది ఏది ఏమైనా ఎవరి ఊహగానాలలో వారు తేలి ఆడుతున్నారు

## శివరాత్రి జాతర ఉత్సవ కమిటీ ఎన్నిక

– ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ కమిటీని నియమించింది. 29 మంది సభ్యులతో ఉత్సవ కమిటీని నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ సభ్యులుగా అనుముల చంద్రం, వడ్డెపల్లి వెంకట రమణ, రాజిరెడ్డి, విజయలక్ష్మి, సాగరం వెంకటస్వామి, పాత సత్యలక్ష్మి, కూరగాయల కొమురయ్య, సంద్రగిరి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూం సంతోష్, వకులాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, సంగ స్వామి, జగన్ మోహన్ రెడ్డి, చేపూరి గంగయ్య, చింతపల్లి రామస్వామి, కాయతి నాగరాజు, తోట అంజయ్య, ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, దర్న



మల్లేశం, నిత్యానంద రావు, గొట్టే ప్రభాకర్, బుస్స దశరథం, తాటికొండ పవన్, సుగురి లక్ష్మి, ముప్పిడి శ్రీధర్, తోట లహరిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నెల 23 నుంచి 28 వరకు పదవీలో వీరు కొనసాగనున్నారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల దీవెనలు ప్రజలపై ఉండాలి

– వేడుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కొనరావుపేట, ప్రభాతవార్త.** పెద్దమ్మ పెద్దిరాజుల దీవెనలు ప్రజలపై ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ చల్లని దీవెనలు ఇవ్వాలని, వేములవాడ నియోజక వర్గంను మరింత అభివృద్ధి చేసేందుకు తనకు శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు.



## ఉరివేసుకొని ఆత్మహత్య

కొనరావుపేట, ప్రభాతవార్త.
కొనరావుపేట మండలం బావు సాయిపేట పంచాయతీ పరిధిలోని రామన్న పల్లికి చెందిన గుంటి భూమయ్య (62) అనారోగ్య కారణాలతో మనస్థాపానికి గురై గురువారం ఉరివేసుకొని ఆత మ్రత్య చేసుకున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. భూమయ్య గుండె సమస్య, బిపి, షుగర్తో బాధ పడుతున్నాడని, ఈ క్రమంలో మనస్థాపానికి గురై గురువారం వేకువజామున ఇంటి బాత్రూం వద్ద ఉన్న సీతాఫలం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని భార్య గుంటి లచ్చవ్వ పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్రెడ్డి తెలిపారు.



# చొప్పదండి వార్త

## మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మధురనగర్ కు చెందిన మీ సేవ శ్యామ్ తల్లి గారైయైన నాళ్ల లక్ష్మి, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మధ్యాహ్నం చనిపోగా వారి కుటుంబ సభ్యులను చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేచినేని నవీన్ రావు, మాజీ ప్రజాప్రతినిధులు కంకణాల విజేందర్ రెడ్డి, సాగర్, అదిమల్లు,వేముల దామోదర్, నజీర్,ద్యావ మధుసూధన్ రెడ్డి,మడ్లపల్లి రమేష్, నాయకులు ఎండీ అబ్బాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో మహాశివరాత్రి జాతర

– ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, ప్రభాతవార్త.** రాజన్న ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జాతర జరిగే ప్రాంతాలను గురువారం ఎస్పీ పట్టణ సిఐ వీర ప్రసాద్తో కలిసి పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, జనరల్ పార్కింగ్, శివార్చన, ధర్మగుండం, కల్యాణ కట్ట, క్యూలైన్లు, పోచమ్మ ఆలయంతోపాటు ఇతర ప్రాంతాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిఘా నీడలో మహాశివరాత్రి జాతర జరుగుతుందని అన్నారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు దర్శనాలు చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఆలయానికి వచ్చే అన్ని దారులలో రూట్ మ్యాప్, ఫ్లెక్సీలు అమర్చుతున్నారు. పకడ్బందీగా జాతర నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐతోపాటు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మహాశివరాత్రి జాతరకు రావాలని మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

వేములవాడ, ప్రభాతవార్త.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతరకు రావాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు. మంత్రికి వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవోతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చర్చించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతి సౌకర్యాలను, క్యూలైన్ల క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, అర్చకులు ఉన్నారు.



# సరియైన అనుమతులు లేవంటూ అగ్రహారం పాల డైరీ సీజ్

**-పాల డైరీ ని సీజ్ చేయడం పట్ల ప్రధాన రహదారిపై ధర్నా చేసిన పాడి రైతులు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని కరీంనగర్ పాల శీతలీకరణ కేంద్రం, పాల డైరీ కి సరియైన అనుమతులు లేవని అధికారులు సీజ్ చేయగా రైతులు ఆందోళన నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పాడి రైతులకు సేవలు అందిస్తున్న అగ్రహారం పాల డైరీ కి సరియైన అనుమతులు లేవని, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల నుండి అనుమతులు లేవన్న ఫిర్యాదుతో అధికారులు పాల డైరీ ని సీజ్ చేశారు. అయితే తమకు అందుబాటులో ఉంటూ ఎన్నో సంవత్సరాలుగా తమకు సేవలు అందిస్తున్న అగ్రహారం పాల డైరీ సీజ్ చేయడం పట్ల పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే సంబంధిత డైరీ అధికారులు తాము గ్రామపంచాయతీ నుండి అనుమతి పత్రాలు తీసుకున్నామని అలాగే ఫైర్ ఇతర శాఖల నుండి కూడా అనుమతులు ఉన్నాయని అధికారులతో వాగ్వాదానికి దిగారు. అయినా అధికారులు పాల డైరీ ని సీజ్ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన పాడి రైతులు సిరిసిల్ల, కరీంనగర్ ప్రధాన రహదారిపై ధర్నా రైతుల ధర్నాతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న టౌన్ సిఐ వీరప్రసాద్ తన బలగాలతో అక్కడికి వెళ్లి రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వెంటనే పాల డైరీ తెరవాలని లేకపోతే తమ ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని రైతులు తేల్చి చెప్పారు. విషయాన్ని అధికారులకు చెప్పడంతో వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. సరియైన అనుమతి పత్రాలు లేకపోవడం వల్లనే డైరీ ని సీజ్ చేశామని, పాల రైతులకు ఇబ్బందులు లేకుండా విజయ పాల డైరీ ద్వారా కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. అయినా రైతులు ధర్నాలు అలాగే కొనసాగించారు. రోడ్డుపై తీవ్ర ట్రాఫిక్ ఏర్పడడంతో పోలీసులు కలగజేసుకొని రైతులను పక్కకు తప్పించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. అయితే పాల డైరీ సీజ్ చేయడం పట్ల ప్రతిపక్ష నాయకులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల ధర్నాతో జిల్లా కలెక్టర్ పాల రైతులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# వేములవాడ వార్త

## అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణం కోసం స్థలం పరిశీలన

చందుర్తి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో బండపల్లి గ్రామంలో రెండు అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణ కోసం, చందుర్తి మండల కేంద్రంలో రెండవ అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన గురువారం చేశారు. ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య భవన నిర్మాణ కోసం స్థలాలను పరిశీలించారు, కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. సాధ్యమైనంత తొందర అంగన్వాడి భవనాల నిర్మాణాలు చేప ట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి. శంకరమ్మ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ బాలికల గురుకుల పాఠశాల మిస్సైల్స్‌పై అవగాహన

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:




కలాం ఇనిస్ట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో వివిధ రకాలైన మిస్సైల్స్, సాటిలైట్స్, రాకెట్స్ ప్రయోగం, చంద్రయాన్ లకు సంబంధించి మోడల్స్ ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమన్నీ పట్టణ సీఐ వీర ప్రసాద్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో డి ఆర్ డి ఓ, ఇస్రో ల యొక్క పాత్ర గూర్చి విద్యార్థులకు వివరించడం సంతోషమని, విద్యార్థులు లలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించే విధంగా వారిలో ప్రేరణ కలిగించి శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అభిరుచి నీ కలిగించారన్నారు. విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు... ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, విద్యార్థులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ఉత్సవ కమిటీ సభ్యుల నియామకం

చందుర్తి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:





వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి జాతర ఉత్సవ కమిటీ సభ్యులుగా చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, చందుర్తి మాజీ సర్పంచ్ గోల్టే ప్రభాకర్ ను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు, 29 మందితో ఉత్సవ కమిటీ నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి, చందుర్తి మండలం నుండి మహా శివరాత్రి జాతరకు ఇద్దరికీ చోటు కల్పించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమించగా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు రామస్వామి, ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

**-నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్**

చందుర్తి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ అన్నారు, హైదరాబాద్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ పార్టీ శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసిన సందర్భంగా గురువారం నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక పత్రాన్ని అందుకోవడం ఆనందంగా ఉందన్నారు, కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా ఎదగాలంటే ప్రజలతో మమేకం అవుతూ వారి యొక్క సమస్యలను పరిష్కరించాలన్నారు, పార్టీ బలోపేతానికి చేయాల్సిన కృషి గురించి శిక్షణ శిబిరంలో తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ మూడు రోజుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చందర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారని తెలిపారు, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శీనన్న నాయకత్వంలో పార్టీ బలోపేతానికి పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ వేములవాడ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరి అవసరాలను తీర్చుకుంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. అలాగే రానున్న రోజులలో వేములవాడ నియోజకవర్గంలో ప్రతి గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలను యూత్ కాంగ్రెస్ లో కష్టపడే వారందరికీ పదవులు వస్తాయని తెలిపారు,

## ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి**

చందుర్తి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ అన్నారు. గురువారం చందుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కేవలం భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందన్నారు, నిరుద్యోగుల కోసం, ఉపాధ్యాయుల కోసం పోరాడేది బిజెపి పార్టీ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొంచెట్టి రాకేష్, తిప్పని భూమేష్, సుద్దాల ప్రసాద్, మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి, కారుకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని గ్రామానికి చెందిన పిట్టల నరేష్ అనే యువకుడు హైకోర్టులో పిల్ దాఖలు చేయగా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమికి రెవెన్యూ అధికారులు గురువారం హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ సుధాకర్ మాట్లాడుతూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 428/2, 4283,428 4 మూడు సర్వే నెంబర్లలోని ఎకరం ముప్పై రెండు(192) గుంటలు గల ప్రభుత్వ భూమిలో కొంత భూమి కబ్జాకు గురైందని పిట్టల నరేష్ ఆరోపించడంతో డిజిటల్ సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కబ్జాకు గురైన వాటిపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక్కడ ఆర్ఎస్ఐ శ్యామ్, కార్యదర్శి రాందాస్, నాయకులు దయ్యాల కమలాకర్, కంటె రెడ్డి, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, అంబటి రాములు, నరేష్, గంగరెడ్డి, పెద్దులు, బాబా, అనిల్, ఉదయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి పొందాలి

**-అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**-ఆర్.ఎస్.కె ఆపన్నహస్తం ఒక విజన్ తో నడుస్తుంది**
**-లహరి డిజైనర్ సంధ్య**

రామగిరి ప్రభాతవార్త:



మహిళలు స్వయం ఉపాధి పొందాలని లహరి డిజైనర్ బోటిక్(పెద్దపల్లి) ప్రొప్రైటర్ పోలు సంధ్య అన్నారు.రామగిరి మండలం కల్వచర్ల లో ఆర్.ఎస్.కే ఆపన్న హస్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా శిబిరంలో శిక్షణ తీసుకున్న మహిళలకు ఎన్.ఎ.సి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గురువారం రెండవ రోజు పురస్కరించుకొని ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కు కోవాలన్నారు.ఎవరు ఊహించని విధంగా గొప్ప ఆలోచనతో ఎన్ని కోట్లు ఉన్నా సరే ఎవరు ధైర్యం చేయలేని విధంగా రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఆర్.ఎస్.కె ఆపన్న హస్తం అనే స్వచ్ఛంద సంస్థ నిర్మించి దాని ద్వారా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, అన్నదానాలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు ఆర్థిక సహాయాలు, ఆలయాలకు విరాళాలు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఐనప్పటికీ తన గ్రామంలోని నిరుద్యోగ యువతుల కోసం,ఆడబిడ్డల కోసం వారు స్వయం ఉపాధి కల్పించుకునే విధంగా వారి కాళ్ల మీద వాళ్లు నిలబడాలని తన సొంత ఖర్చుతో మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి,ట్రైనర్‌కు వేతనాలు చెల్లిస్తూ శిక్షణ పూర్తయ్యి ఎన్. ఎ. సి సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందే వరకు కూడా ప్రతిరోజు భోజనం పెడుతూ,ఇంకా తన గ్రామంలోని మహిళలకు ఏదో చేయాలని పరితపిస్తున్న రేండ్ల దంపతులను ఈ సందర్భంగా అభినందిం చారు.కాగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఒకరోజు ప్రత్యేక శిక్షణ తీసుకొని పరీక్షలు నిర్వహించి మహిళలకు విలువైన సర్టిఫికెట్లు అందజేయడం ద్వారా మహిళలు తాము ఎంచుకున్న కుట్టుమిషన్ రంగంలో ఆర్థిక పరంగా రాణించడానికి అవకాశం ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి సరోజా సత్యనారాయణ,రత్నాపూర్ తాజామాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, ఎన్.ఎ.సి ఏ.డి రమేష్,కంస్ట్రక్టర్ సబితా,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్, కుట్టు మిషన్ ట్రైనర్లు శ్యామల స్వప్న, కవిత, శివ పటేల్, మహేందర్ మహిళలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కళ్లు ఉండి అభివృద్ధిని చూడలేకపోతున్న బిఆర్ఎస్ నాయకులు

### -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

రామగుండం నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని బిఆర్ఎస్ నాయకులు కళ్లు ఉండి కూడా చూడలేక పోతున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి చేసిన ఆరోపణలు ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండిరచారు. నిరాధారమైన ఆరోపణలు చేసి పార్టీలో, ప్రజలలో ఉనికి తెచ్చుకోవాలని ప్రయత్నమే తప్ప మీరు మాట్లాడిరది పూర్తిగా కూడా సత్యదూరమని, దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని అన్నారు. ఇసుక అక్రమ రవాణా, బూడిద అక్రమ రవాణా అడ్డుకున్న ఘనత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌దని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగుల ఉసురుబోసుకున్నది టిఆర్ఎస్ పార్టీ అని, దమ్ముంటే మీరు చేసిన ఆరోపణలు నిరూపించడానికి బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ ప్రాంతంలో రైతులకు సాగునీరు అందించాలని యుద్ధ ప్రాతిపదికన లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేసిన ఘనత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌దని, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న కౌశిక హరి దమ్ముంటే నిరూపించడానికి రావాలని, అంతేగానీ ఇష్టం వచ్చినట్టుగా ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### -ఎస్సై రమేష్

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోత్కపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకోరావలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో, పట్టుదలతో లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలని సూచించారు.వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి భయానికి లోనవ్వకుండా పరీక్షలు రాయాలన్నారు.జిల్లాలోనే ఓదెల మండలం విద్యార్థులు 100 ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ధైర్యంగా ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఏ పోటీ పరీక్షల కైనా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు, ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌కు తరలిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు, ప్రజాస్వామిక పాలనకై ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర పిలుపులో భాగంగా ఛలో హైదరాబాద్ సుందరయ్య పార్క్ నుండి మహా ప్రదర్శన, ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నాకు పెద్దపల్లి జిల్లా నుండి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, మహిళలకు 2500 ఇవ్వాలని, వంటగ్యాస్ 500లకే ఇవ్వాలని, రైతులకు రైతుబంధు అమలు చేయాలని, కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలని, వృద్ధులకు 4వేల పింఛన్లు అమలు చేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. తరలి వెళ్లిన వారిలో జిల్లా నాయకులు ఎ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, కొల్లూరి మల్లేష్, మెరుగు చంద్రయ్య, ఈ.రాజేందర్, డి.బుచ్చయ్య, బ్రతుకుల రాజన్న, డి.బుచ్చమ్మ, కె.మొగిలి, ఆర్.రాయమల్లు, టి.రాజేష్, బండ పద్మ, శారద, మేరీ, సుధాకర్, రాజనర్సు, ఎ.రవి, సత్యం, ఎడ్ల రవికుమార్, ఎన్.రాజేందర్, కే.ఎల్లయ్య, సమ్మక్క, గుండు రాజన్న, వి.రాజనర్స్ తదితరులున్నారు.

## పాడి రైతుల ధర్నా రాస్తారోకో

### కలెక్టర్ కు వ్యతిరేకంగా నినాదాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అగ్రహారంలో కరీంనగర్ డైరీ మూసివేతకు నిరసిస్తూ పాడి రైతులు రోడ్డు ఎక్కారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన ప్రధాన రహదారిలో గురువారం రాత్రి పాడి రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు. మండల కేంద్రంలోని కరీంనగర్ డైరీ నందు నిత్యం పాలు పోసే రైతులమంతా పాలు ఎక్కడ అమ్ముకునేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ చర్యలను నిరసిస్తూ వ్యతిరేక నినాదాలు చేశారు. తక్షణం కలెక్టర్, ఎమ్మార్వో వచ్చి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డైరీ నందు పోసే పాలను రోడ్డుపై పారపోసి ఆందోళనకు దిగారు. విషయం తెలియడంతో స్థానిక ఎస్సై శ్రీకాంత్ ధర్నా వద్దకు చేరుకొని పాడి రైతులను శాంతింప చేశారు. కొద్దిరోజుల పాటు విజయ డైరీలో పాలు పోసుకోవాలని సూచించి రైతుల ధర్నాను విరమింప చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాడి రైతులు పాల్గొన్నారు. పాడి రైతుల రాస్తారోకోతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.



# మంథని వార్త

## ప్రజల రక్షణ కోసమే షీ టీం

రామగిరి ప్రభాతవార్త:



ప్రజల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో రామగిరి మండలం బేగంపేట్ క్రాస్ రోడ్ లోని కాకతీయ స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని ,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయి లకు ఎలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మోనిక, సురేష్ మరియు హెడ్ మాస్టర్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఐపై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

ముత్తారం, ప్రభాతవార్త.

తన భూమిని పట్టా చేసేందుకు తన వద్ద నుంచి డబ్బులు తీసుకొని పట్టా చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న ముత్తారం ఆర్ఐ శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తీర్థాల కొమురెల్లి గురువారం ఫిర్యాదు చేశారు. తన 9 గుంటల భూమిని పట్టా చేసేందుకు తన వద్ద నుంచి ఆర్ఐ 10వేల రూపాయలు తీసుకున్నాడని, డబ్బు తీసుకొని కూడా పట్టా చేయకుండా తనను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తన డబ్బైనా తిరిగి ఇవ్వాలని కోరిన ఇవ్వడం లేదని ఫిర్యాదు పేర్కొన్నారు. ఆర్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈ ఫిర్యాదులో రైతు కొమురయ్య కోరారు.

## ఎక్సైజ్ పోలీసుల విస్తృత తనిఖీలు

### - 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్ ఆధ్వర్యంలో గురువారం విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. గుడుంబా తయారీ, అమ్మకాలపై పక్కా సమాచారం మేరకు మండలంలోని ఖమ్మంపల్లి, అడవీ శ్రీరాంపూర్, లక్కారం, ఓడేడు గ్రామాలలో తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో నాటు సారాయి తయారీకి ఉపయోగించే 200 లీటర్ల మేర బెల్లం పానకం లభ్యం కావడంతో ధ్వంసం చేశారు. ఎవరైనా గ్రామాల్లో గుడుంబా తయారు చేసి, విక్రయించిన చట్టపరంగా చర్యలు ఉంటాయని అన్నారు. గుడుంబాపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి ప్రభాతవార్త:

రైతులు ఎరువుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలం జన గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు రైతులు యూరియా కొరత ఉందని తన దృష్టికి తీసుకువచ్చారని . దాంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ధర్మపురి నియోజకవర్గంలోని 12 సాకార సంఘాలకు సరిపడే యూరియాను సరఫరా చేయాలని ఆదేశించడం జరిగిందని, అందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. వరి కొనుగోళ్ళ విషయంలో తూకంలో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోళ్ళు చేయించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. అలాగే వారి ధాన్యానికి సంబంధించి బోనస్ డబ్బుల విషయంలో సైతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తన




దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, సంగ నర్సింహులు, చీపురిశెట్టి రాజేష్ సింహరాజు ప్రసాద్, రంగు అశోక్, సుముఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు పెగడపల్లి మండల కేంద్రంలోని నంచర్ల గ్రామంలో గురువారం పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కుంటాల అంజయ్య , లింగాల తిరుపతి ,బుర్ర అనిల్ గౌడ్ ,రమేష్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మారం తహసిల్దార్‌కి చిరు సన్మానం

### -వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి ఈరోజు ధర్మారం మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తహసిల్దార్ ఎండి వకీల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో నారా లచ్చన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ బద్దం గంగారెడ్డి, గంధం మహిపాల్, అల్వాల రాజేశం, ఈదుల శ్రీనివాస్ యాదవ్,వడ్లకొండ అంజయ్య, కాంపెల్లి రాజేశం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేడు పత్తి కొనుగోలు పున : ప్రారంభం

ఎండపల్లి,ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపేటలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో నడుస్తున్న శాతవాహన జిన్నింగ్ , ప్రెస్సింగ్ మిల్ లో పత్తి కొనుగోలు గత 10 రోజులుగా సాంకేతిక కారణాల వల్ల నిలిచి పోగా నిరసనగా రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన విషయం విదితమే,కాగా తిరిగి శుక్రవారం నుండి కేంద్రంలో మళ్ళీ యథావిధిగా పత్తి కొనుగోలు జరుపుతామని ,పత్తి రైతులు దళారులకు అమ్మి నష్ట పోకుండా కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారికి విక్రయించాలని ,ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, ఈ విషయాన్ని రైతు సోదరులు గమనించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటీ గోపిక జితేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

## సామాజిక సేవలో ముందుండి పని చేస్తాం

### -పిఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పెంద్రు డిలైట్

### -రోగులకు పండ్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సామాజిక సేవలో పిఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ముందుండి పని చేస్తామని ట్రస్ట్ అధ్యక్షుడు పెంద్రు డ్కిలెట్ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పిఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నార్థులకు, నిరాశ్రయులకు, నిరుపేదలకు, అభాగ్యులకు సేవా కార్యక్రమాలతో అండగా నిలుస్తామని, భవిష్యత్‌లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పెంద్రు డ్కిలెట్, ఉపాధ్యక్షులు పెంద్రు ప్రజ్వల, ప్రధాన కార్యదర్శి మారం రాజ్ కుమార్, కోశాధికారి పెంద్రు జీవన్, కార్యనిర్వాహక సభ్యులు దాసరి బాలకృష్ణ, సలిగంటి సుమంత్, స్వచ్ఛంద కార్యకర్తలు దాసరి అరుణ, సునీత, ఆర్.హేమలత, కె.శ్యాం తదితరులున్నారు.



## విద్యా రంగ అభివృద్ధికి పాటుపడే బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

### బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పట్టుదల, కృషితో విద్యా రంగ అభివృద్ధికి పాటుపడే బిజెపి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి కోరారు. గోదావరిఖని పిజి కాలేజీ గ్రౌండ్, ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్ గ్రౌండ్, పరిసర ప్రాంతాల్లో వాకింగ్ చేస్తున్న వాకర్లను బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి కలుస్తూ ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులు మల్కా కొమురయ్య, చిన్న మైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. విద్యా రంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు బిజెపి అభ్యర్థుల గెలుపు అత్యంత అవసరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం బిజెపి తీసుకుంటున్న చొరవలను వివరించారు. అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రభారి అరవింద్ రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ రామగుండం ఇన్‌ఛార్జి మచ్చ విశ్వాస్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇన్‌ఛార్జి గుండబోయిన భూమయ్య, ఎన్టీపీసీ, రామగుండం మండల అధ్యక్షులు మిట్టపెల్లి సతీష్ కుమార్, కోడూరి రమేష్, రాకేష్, తోట కుమార స్వామి, పల్లికొండ నర్సింగ్, మామిడి వీరేశం, ఆశిష్ అగర్వాల్, బియ్యాల మహేందర్, జక్కుల ప్రవీణ్, పద్మ తదితరులున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మృతి చెందిన కుటుంబాలతో పాటు ఆసుపత్రిలో చేరి చికిత్సలు చేయించుకున్న పలువురిని గురువారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించారు మల్యాల మండలం రాజారం గ్రామానికి చెందిన ఎడిపెల్లి సత్తమ్మ మాజీ సర్పంచ్ గారు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు అశోక్ , రాజి రెడ్డి పరమర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.. వెంట. సాగర్ రావు, తదితరులు ఉన్నారు..: 24 వ వార్డుకి చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ (గోశాల) బండారి కమలాకర్ రావు గారి సతీమణి ఈరోజు మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు వెంట కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఉన్నారు..జగిత్యాల పట్టణానికి చెందిన సముద్రాల తిరుపతి (గల్ఫ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు) తండ్రి నర్సయ్య గారికి గుండె శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ లు జుంబర్తి రాజ్ కుమార్,కోరే గంగమల్లు,నాయకులు ప్రభాత్ సింగ్ ఠాగూర్, ఆరుముల్ల పవన్, గిరి,రంగు మహేష్ ,శరత్ రావు, ప్రవీణ్ రావు,ఏనుగుల రాజు, ,చిట్ల మనోహర్ ఉన్నారు.



## ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం గెజిటెడ్ ఫోరం ఆఫీసర్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం జరిగాయి. జిల్లా అధ్యక్ష లుగా పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ఎన్నికైన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని మండల పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పిఎస్ఆర్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురు బాదిత కుటుం బాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు (పియస్అర్) పొను గోటి శ్రీనివాసరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ,మండలంలోని గొడిశేలపేట గ్రామానికి చెందిన ఉమ్మడి వెల్గటూర్ మండల పరిషత్ ఉపా ధ్యక్షులు,( వైస్ ఎంపీపీ) ముస్కు కవితా భర్త దేవేందర్ రెడ్డి, సోదరుడు ముస్కు రాజేందర్ రెడ్డి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకొని గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలంలోని పాత గూడూర్ గ్రామానికి చెందిన వుప్కమల్ల రాజేశం ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న పిఎస్ఆర్ వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట గొర్రె కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, అఖిల భారత యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు,

# శరవేగంగా నగరంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అధికారులతో కలెక్టర్ సమీక్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త:



టియుఎఫ్ఐడిసి ద్వారా రామగుండం కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టియుఎఫ్ఐడిసి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నగరంలో వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండిరగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తూ, పూర్తయిన పనులకు బిల్లుల చెల్లింపులు చేయాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్నులు వసూలు చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని, రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-ఇసుక అక్రమ రవాణా సమర్థవంతంగా అరికట్టాలి**

**-గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**-నెలవారి నేర సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక త్రవ్వకలు, రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, అధికారులను ఆదేశించారు. జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారి యొక్క కదలికలు గమనిస్తూ స్పెషల్ డ్రైవ్ ,తనిఖీలు నిర్వ హించి గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశించారు. రానున్న శివరాత్రి ,హోలీ, వివిధ జాతరఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఏదైనా నేరం జరిగినప్పుడు ఆ యొక్క క్రైమ్ సీన్లో తీసుకోవాల్సి న చర్యల గురించి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు గారిచే కు నమూనాలను ఫార్వార్డ్ చేయడం, నేర స్థలంలో సేకరించిన సాక్ష్యాలను శాస్త్రీయంగా పరిశీలించటం, డీఎన్ఏ ), రక్తం, వేలిముద్రలు, రసాయనిక



అవశేషాలను పరీక్షించడం, నేరస్థులను గుర్తించడం మరియు నేరానికి సంబంధించిన ఆధారాలను సేకరించడం, విషప్రయోగం మాదక ద్రవ్య వినియోగం వంటి కేసుల్లో రసాయన పరీక్షలు చేయడం అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ యొక్క సమావేశంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పిలు రఘు చంధర్, రాముల, రంగా రెడ్డి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు, డి సి ఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా

**- ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

ముత్తారం, ప్రభాతవార్త.



నిరంతరం ఇసుక రవాణాపై నిఘా పెట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అధికారులకు సూచించారు. ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లిలో ఇసుక క్వారీలను సిపి ఎం.శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. క్వారీని సందర్శించి, ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాహనాల వే బిల్స్, లోడ్ పరిమితిని పరిశీలించారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో ఉంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సూచించారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి డాక్టర్ చేతన, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర, గోదావరిఖని ఎసిపి రమేష్, మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్ఐ నరేష్ ఉన్నారు.

# నేరం చేస్తే శిక్ష తప్పదు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీ లను అభినదించి ప్రశంస పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్రని , పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయ తో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు. గడిచిన రెండు నెలల్లో వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 14 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం జరిగిందని తెలిపారు. పై కేసుల్లో నిదితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పీపీలు, పీపీలను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ యొక్క సమావేశంలో డిఎస్పీలు రఘు చందర్, రాములు, రంగారెడ్డి, పిపీలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 96.770 కిలోల గంజాయి పట్టివేత

**-పట్టుకున్న గంజాయి విలువ రూ.48,38,500**

**-ఆరుగురు నిందితులపై కేసు**

**-నలుగురు అరెస్ట్, పరారీలో ఇద్దరు, రెండు కార్లు సీజ్,**

**-వివరాలను వెల్లడిరచిన సిపి ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్లోని గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా తరలిస్తున్న 96.770కిలోల గంజాయిని పెద్దపల్లి డిసిపి చేతన ఆధ్వర్యంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్ పర్యవేక్షణలో టూటౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. గంజాయి అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిడికె 11ఎ మైన్ క్రాస్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా 2 కార్లు రావడంతో తనిఖీలు నిర్వహించి 96.770 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న 6గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు, ఇందులో 4గురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో ఉత్తరప్రదేశ్కు చెందిన ఉదయ్ వీర్, రాజస్థాన్కు చెందిన రాజ్లోధి సంజు, ఒడిస్సాకు చెందిన కేశవ్ ఖరా, సోమంత ఖోరా ఉన్నట్లు తెలిపారు. మరో ఇద్దరు నిందితులు సూరజ్, అర్జున్ భోరి పరారీలో ఉన్నట్లు తెలిపారు. మొత్తం రూ.48,38,500 రూపాయల విలువజేసే 96.770కిలోల గంజాయిని పట్టుకున్నట్లు, పట్టుబడ్డ వారి నుంచి రెండు కార్లు, 6 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్కు చెందిన ఉదయ్ వీర్, ఒరిస్సాకు చెందిన కేశవ్ ఖరా, సోమంత ఖోరా, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజులోధి సంజు ఒక ముఠాగా ఏర్పడి గంజాయిని తరలిస్తున్నారని తెలిపారు. ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలోని జగదల్పూర్ నుంచి మంథని మీదుగా మహరాష్ట్రకు గంజాయిని తరలిస్తున్న పక్కా సమాచారం మేరకు 11ఎ మైన్ క్రాస్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టి పట్టుకున్నట్లు చెప్పారు.

గంజాయి రహిత కమీషనరేట్గా మార్చడానికి రామగుండం కమీషనరేట్ పోలీస్ విస్తృత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, అవగాహన కల్పించడం జరుగుతుందని కమీషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు. ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రామగుండం స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్, గోదావరిఖని టూ టౌన్ పోలీసు సిబ్బందిని సిపి అభినందించారు.

# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ యూఐడిఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాలను తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండిరగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఎల్ డి ఎం వెంకటేష్, సీఐ ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖ కి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేసిన రాజన్న ఆలయ ఈఓ వినోద్

### -- రాజన్న ప్రసాదం, ఆశీర్వచనం అందజేసిన అర్చకులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా జరుగుతుంది. ఈ మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కి, రెవిన్యూ ఇండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఐఏఎస్, సిఎం సలహాదారు శ్రీనివాస రాజు, రిటైర్డ్ ఐఏఎస్ , లా సెక్రెటరీ తిరుపతి రెడ్డి లకు ఆలయ ఈఓ కె. వినోద్, ఆలయ అర్చకులు మహా శివరాత్రి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## వేములవాడ మహా శివరాత్రి ఉత్సవ కమిటి ఏర్పాటు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈనెల 25 నుండి 27 వరకు జరిగే మహా శివరాత్రి జాతర వేడుకల ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 29 మంది సభ్యులతో కూడిన ఉత్సవ కమిటి ఏర్పాటు చేశారు. ఈనెల 23 నుండి 28 వరకు కమిటీ సభ్యుల పదవీ కాలం కొనసాగనుంది. పూర్తి వివరాలతో కూడిన ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఈ. శ్రీధర్ కమిటీ సభ్యులుగా అనుముల చంద్రం, వడ్డేపల్లి వెంకట రమణ, రాజిరెడ్డి, విజయ లక్ష్మి, సాగరం వెంకటస్వామి, పాత సత్య లక్ష్మి, కూరగాయల కొమురయ్య, సంద్రగిరి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూము సంతోష్, వకులాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, సంగ స్వామి, జగన్ మోహన్ రెడ్డి, చేపూరి గంగయ్య, చింతపల్లి రామస్వామి, కాయితి నాగరాజు, తొట్ల అంజయ్య, ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్మ మల్లేశం, ఒలిమినేని నిత్యానందరావు, గొట్టే ప్రభాకర్, బుస్సా దశరథం, తాటికొండ పవన్, ముప్పిడి శ్రీధర్, సుగూరి లక్ష్మి, తోట లహరి పేర్లతో ఉత్తర్వులు వచ్చాయి.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి డా. చెన్నమనేని

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

ఆరేపల్లి గ్రామంలోని బిజెవైఎం నాయకులు సోలేంక అరవింద్ చెల్లెలి వివాహ మహోత్సవం, వేములవాడ పట్టణంలోని ఎర్ర శ్రీనివాస్ కుమారుని వివాహ మహోత్సవాలలో బిజెపి రాష్ట్ర నాయకులు, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ చెన్నమనేని వికాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు ఏర్రం మధు నాయనమ్మ అనారోగ్యం తో మరణించగా వారిని, అనంతరం వేములవాడ అర్బన్ మండలం శాభాష్‌పల్లి గ్రామానికి చెందిన విఏవ కట్కూరి కవిత రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్, బిజెపి సీనియర్ నాయకులు లింగంపల్లి శంకర్, సంతోష్ యాదవ్, లక్ష్మణ్, జింక శేఖర్, నరసింగోజు శంకర్, పోచంపల్లి భాను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రోజు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో కృషి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యచరణ చర్యలు చేపట్టామని, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తున్నామని టీజీఎన్ పీడీసీఎల్ ఇంచార్జీ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) సదర్ లాల్ అన్నారు. గురువారం ఆయన



హుజురాబాద్ డివిజన్ లోని పలు సబ్ స్టేషన్లను సందర్శించి పనుల ప్రగతిని పరిశీలించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో రాబోయే మూడు నెలల్లో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని అన్నారు. ముందస్తుగా లోడ్ పెరిగే ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించి కొత్తగా ట్రాన్స్ ఫార్మర్లు 45 ఏర్పాటు చేశామని, 36 ట్రాన్స్ ఫార్మర్ల సామర్థం కూడా పెంచామని, మిగతా వాటి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆ పనులను ఫిబ్రవరి నెలలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఎలబాకలో 33/11 కెవి సబ్ స్టేషన్ కొత్తగా ఎన్1నెం. 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ నెలకొల్పామని అన్నారు. నూతన 33/11 కేవి సబ్ స్టేషన్ లు హుజురాబాద్, అమ్మనగుర్తి, కోరపల్లి లో ఏర్పాటు చేసిన వాటి పనులు జరుగుతున్నవని, త్వరితగతిన పనులు పూర్తి చేసి సర్వీస్ లోకి తీసుకోవాలని అన్నారు. విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైన్(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 5 నెం. ఎస్ ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాటుకు పనులు జరుగుతున్నవని, అవసరం మేరకు కొత్త ఫీడర్ల ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని, ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఆపరేషన్ మేక రమేష్ బాబు, డిఈ ఆపరేషన్ హుజురాబాద్ ఎస్. లక్ష్మా రెడ్డి, డిఈ కన్స్ట్రక్షన్ చంద్రమౌళి పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన.....

తిమ్మాపూర్ ప్రభాతవార్త :

మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారము అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గంధ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ శాతావాహన యూనివర్సిటీ రిజిస్ట్రర్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు ప్రపంచంలో ప్రతి ఒక్కరు వినియోగదారులేనని, ప్రతి ఒక్కరూ వినియోగదారులరక్షణ చట్టంలోని అంశాలను తెలుసుకోవాలని, తద్వారా వారి హక్కులను తెలుసుకొని ముందస్తుగా వస్తువులు కొనుగోలు చేసే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.తప్పనిసరిగా వస్తువుల కొనిగోలు బిల్లు తీసుకొని బద్రపర్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండి ఇతరులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అడ్వకేట్ మల్లయ్య గౌడ్,నలువాలా రాజేందర్,డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి ప్రిన్సిపాల్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### -- జమ్మికుంట సిఐ వరంగంటి రవి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జమ్మికుంట సిఐ వరంగంటి రవి అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జమ్మికుంట బాలికల, కోరపల్లి ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల బృందంచే జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని, మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై




విద్యార్థులకు మంచి అవగాహన కల్పించి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదని, అలాంటి కార్యక్రమాలపై యువత ఎల్లప్పుడూ ముందుండి మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఒకప్పుడు పట్టణాల్లో, నగరాల్లో మాదక ద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే యువత నేడు చాప కింద నీరు లాగా డ్రగ్స్, గంజాయి లాంటి పదార్థాలు నేడు పల్లెల్లోకి చేరుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం వలన ఉత్తరాది రాష్ట్రాల నుండి జమ్మికుంటకు గంజాయి, మాదక ద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని నేడు విద్యార్థులకు యువతకు చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఇలాంటి కేసులు ఎన్నో మా దృష్టికి వచ్చాయని, గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడదని, ఈ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని, ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు గురై మృత్యువాత పడుతున్నారని తెలిపారు. యువకులు, విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. హేమలత, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానందం, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, బాలుర పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలి..

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరచారి.

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర్ చారి మాట్లాడుతూ గంగిపల్లి గ్రామంలోని పట్టభద్రులు బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి కే ఓటేసి గెలిపించాలని కోరారు. గతంలో పది సంవత్సరాల కేసీఆర్ పాలనను ప్రజలు చవిచూశారని విద్యార్థులకు ఒరిగిందేమీ లేదని ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులను మోసగిస్తూనే ఉందని ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యార్థులకు యువతకు చేసింది ఏమీ లేదన్నారు. పట్టబద్రుల సమస్యల పరిష్కారం బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తోనే సాధ్యమన్నారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతి రాజు, బూత్ అధ్యక్షులు దేవేందర్ పాల్గొన్నారు

